# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

మంగళవారము, డిసెంబరు 20, 2005

**12 వ శా. స. V స. వాల్యూం -- IX నంబరు --7**

శక సంవత్సరము - 1927, అగ్రహాయణం - 29

## TUESDAY, THE 20th DECEMBER, 2005

### 12 L.A. V S. VOL-- IX No. - 7

29 **- Agrahayan , 1927 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>శ్రీమతి కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి. నరేంద్ర కుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. అశోక్‌రావు<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

**( పన్నెండవ శాసనసభ)**
**( ఐదవ సమావేశము :  పదమూడవరోజు )**
**మంగళవారము, డిసెంబరు 20, 2005**
**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**
**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము
   వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు

3. సభా కార్యక్రమము

4. ప్రకటన

5. సభాసమక్షంలో ఉంచిన పత్రములు

6. సమితుల నివేదికల సమర్పణ

    1. ప్రభుత్వరంగ సంస్థల సమితి నివేదిక

    2. మహిళ, శిశు సంక్షేమ సమితి నివేదిక

7. ప్రభుత్వ బిల్లులు

    1. 2005, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక భాధ్యత, బడ్జెట్ నిర్వహణ (సవరణ) బిల్లు (2005/ఎల్.ఎ.బిల్లునెం.52)

    2. 2005, ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక ఆర్థిక దోస్ల బిల్లు (2005/ ఎల్.ఎ.బిల్లు నెం.51 )

(ఆమోదించబడినవి)

7. పన్నెండవ శాసనసభ ఐదవ సమావేశపు గణాంక వివరములు

---------------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR.SPEAKER: I have received six Adjournment Motions today.

1. Adjournment Motion given notice of by Dr. N. Janardhan Reddy garu and others regarding failure of the Government in providing compensation to farmers who lost cotton, ground nut and other crops due to recent floods and heavy rains n the state is disallowed.

2. Adjournment Motion given notice of by Dr. g. Vjaya Rama Rao garu and others regarding spending of the entire S.C./ST. special component plan and tribal sub-plan grants under single nodal agency for the over all development is disallowed.

3. Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah garu and others regarding 12 hours power supply to the ryots who are dependent on ground water and electric motors is disallowed.

4. Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy garu and others regarding payment of compensation to the ryots who lost their crops due to floods and cyclones and implementation of comprehensive crop insurance scheme is disallowed.

5. Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu regarding deteriorating law and order situation in the state is disallowed and

6. Lost adjournment Motion given notice of by Sri Komireddi Ramulu garu regarding hunger strike of cable T.V. Operators is disallowed.

Now, we will go to the Question Hour. All the Adjournment Motions which have been disallowed can be accommodated if the Members concerned can come in some form or the other.

( పంట నష్టపోయిన రైతాంగానికి 90 శాతం ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని, పత్తి, వేరుశెనగ రైతులను ఆదుకోవాలని ప్లకార్డ్స్ చూపిస్తూ టిడిపి సభ్యులు అంతరాయం కలిగించసాగారు. )

( మెట్ట ప్రాంత వ్యవసాయానికి 12 గంటల విద్యుత్ సరఫరా చేయాలి, లో ఓల్టేజితో మూడున్నర గంటలకే మారుతుంది అనే ప్లకార్డ్స్ చూపిస్తూ సిపిఎమ్ సభ్యులు సభకు అంతరాయం కలిగించసాగారు. )

( పంటలు నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలి అనే ప్లకార్డ్స్ చూపిస్తూ సిపిఐ సభ్యులు సభకు అంతరాయం కలిగించసాగారు. )

ఈ రోజు లా అండ్ ఆర్డర్ ఉంది. 74లు ఉన్నాయి.

డా .జి. విజయ రామారావు (స్టేషన్ ఘనపూర్) : రూల్ 74లో ఇచ్చాము...

(అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్): అధ్యక్షా, మెట్ట ప్రాంత రైతాంగానికి సంబంధించింది....

MR.SPEAKER: All the issues which have been raised by the Members concerned in the Adjournment Motions have been listed in today's agenda. Therefore, I request all of you to kindly cooperate with the Chair to complete the agenda. Unless you cooperate with the Chair, it will be difficult to finish the slated agenda for the day. As you all know, today is the last day of this Winter Session.

(అంతరాయం)

శ్రీ ఇ. దయాకర్ రావు (వర్ధన్నపేట): అధ్యక్షా, కరువు రైతులను ఆదుకోండి. ... . . . ..

శ్రీ పి. రంగనాయకులు (హిందూపురం) : అనంతపురం రైతులు వలసలు పోతున్నారు. అనంతపురం రైతులను ఆదుకోండి అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్: అవునండీ , ఈ రోజు మీ అంశం ఉంది. రూల్ 74లో రంగనాయకులుగారూ మీ అంశం ఉంది.

శ్రీ బి.సి.గోవిందప్ప (కళ్యాణదుర్గం): అధ్యక్షా, అనంతపురం రైతులను ఆదుకోండి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: నిన్నటి ఎజండా పూర్తి కాలేదు. డెయిలీ కారీఫార్వార్డ్ అవుతున్నాయి. రూల్ 74లో మీ ఇష్యూ ఉంది. మీరు లేవనెత్తిన అంశం ఈ రోజు చర్చకు ఉంది. మీరు ఎజెండా చూడండి.

శ్రీబి.సి. గోవిందప్ప: అనంతపురం రైతులు కరువుతో అల్లాడుతున్నారు. . . . .

మిస్టర్ స్పీకర్: ఆవేదన ఎందుకు? ఎజెండాలో మీ అంశం ఉంది. కాలింగ్ అటెన్షన్‌లో మీది ఉంది. ఎజెండాలో లిస్ట్ అయింది. ప్రశ్నోత్తరాలలో వి విల్ టేక్ అప్. Unless we complete the listed agenda, how can we take-up the new issues?

శ్రీ పి. శశిధర్ రెడ్డి (మెదక్): మీరు నిన్న అస్యూరెన్స్ ఇచ్చారు. కాని చర్చకు రాలేదు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: ఈ రోజు ఎజెండాలో ఉంది. మీరు ఈ విధంగా అల్లరి చేస్తే ఎలా వస్తుంది?

శ్రీచాడా వెంకట రెడ్డి (ఇందుర్తి): అధ్యక్షా, స్పెషల్ మెన్షన్ ఇవ్వండి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: You please go through the today's agenda. All the issues have been covered in it. మనం ఎజెండాను పూర్తి చేయడం లేదు. ఈ రోజు రెండవ అంశం మీది. మీరు ఎంత త్వరగా ఎజెండా పూర్తి చేస్తే అంత బాగుంటుంది.

ఉ. 8.40

మిస్టర్ స్పీకర్: నోముల నర్సింహయ్య గారు, వెంకటరెడ్డి గారు కుర్చోండి.

శ్రీ ఎం.ఎ. గఫూర్ (కర్నూలు): సార్, లాస్ట్ రోజు సార్ ఇది.

మిస్టర్ స్పీకర్: లాస్ట్ రోజు కాబట్టే ఎజెండా తొందరగా స్టార్ట్ చేద్దాము. You kindly co-operate with the Chair.

శ్రీ బి.సి. గోవిందప్ప: సార్, మాకు అవకాశమిస్తానన్నారు.

MR. SPEAKER: Please take your seats.

శ్రీ బి.సి. గోవిందప్ప: మాకు అవకాశం ఇస్తామనిచెప్పారు.

మిస్టర్ స్పీకర్: మీ మ్యాటర్ ఎజెండాలో ఇంక్లూడ్ అయి ఉంది. ఈ విధంగా చేస్తే ఎట్లా ?

శ్రీ చాడా వెంకటరెడ్డి: స్పెషల్ మెన్షన్ అయినా ఇవ్వండి.

శ్రీ బి.సి. గోవిందప్ప: సార్, సార్ ...

మిస్టర్ స్పీకర్ : గోవిందప్ప గారు, మీరు లేవనెత్తిన అంశం ఎజెండాలోలో లిస్ట్ అయి ఉంది. దయచేసి కూర్చోండి. Unless, you co-operate with the Chair, how can I run the House?

శ్రీ బి.సి. గోవిందప్ప: స్టేట్‌మెంట్ ఇప్పించండి.

శ్రీ ఇ. దయాకరరావు: ఎజెండాలో ప్రతిసారి చూపిస్తున్నారు. అర్థం చేసుకోండి.

మిస్టర్ స్పీకర్: మీరు అర్థం చేసుకోవాలి. Let me finish the Question Hour. జీరో అవర్‌లో మీకు అవకాశం ఇస్తాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ (మేడ్చల్): స్పెషల్ మెన్షన్ ఇప్పించండి.

మిస్టర్ స్పీకర్: స్పెషల్ మెన్షన్ కాదండి. ఈ రోజు ఎజెండాలో మీరు లేవనెత్తిన అంశం లిస్ట్ అయి ఉంది. 5 మంది మాట్లాడే అవకాశం ఉంది. జీరో అవర్‌లో అయితే కేవలం ఒకరే మాట్లాడుతారు. ఇంతకంటే గొప్ప అవకాశం రాదు. కూర్చోండి.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: అధ్యక్షా, రూల్ 74 లో క్రింద మూడు రోజుల నుండి లిస్ట్‌లో ఉంది. ఈ రోజు ఖచ్చితంగా వస్తుంది క్వశ్చన్ అవర్ అవగానే. If I am right, రూల్ 74లో వస్తుంది. నా రిక్వెస్ట్ ఏమిటంటే, రూల్ 74 లో వస్తుంది కాబట్టి స్టేట్‌మెంట్ ఇవ్వండి, స్పెషల్ మెన్షన్ ఇవ్వండి అని అడగడం మంచిది కాదు. రూల్ 74 ఉంది, రెవెన్యూ మినిస్టర్ గారు రిప్లై ఇస్తారు.

డా.జి.విజయరామా రావు: స్పీకర్ సార్ .....

శ్రీ బి.సి. గోవిందప్ప: దయచేసి మమ్మల్ని అర్థం చేసుకోండి.

మిస్టర్ స్పీకర్: దయచేసి కూర్చోండి.

శ్రీ ఇ. దయాకర రావు: ఒక్క నిమిషం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్: మీ అడ్జర్న్‌మెంట్ మోషన్ డిస్ ఎలవ్ అయ్యింది.

డా. జి.విజయరామా రావు: స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ బి.సి. గోవిందప్ప, దేవినేని ఉమామహేశ్వర రావు, ఇ. దయాకరరావు పోడియం వద్దకు వచ్చారు)

మిస్టర్ స్పీకర్: మీరు ఈ విధంగా వస్తే ఎలా? This is not proper. Please take your seats.

(తెలుగుదేశం పార్టీకి చెందిన శాసనసభ్యులు తమ తమ స్థానాలకు వెళ్లారు )

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## బంజారా హిల్స్‌లోని ప్రభుత్వ భూమిని నామమాత్రపు రేటుపై క్రమబద్ధీకరించుట

ప్రశ్న నెం. 111(4350)

సర్వశ్రీ పి. కేశవ్ (ఉరవకొండ), కె. అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం) వి. నరేందర్ రెడ్డి (మహబూబాబాద్), జి. సాయన్న (సికింద్రాబాద్ కంటోన్మెంట్)– గౌరవనీయులైన రెవిన్యూ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. బంజారాహిల్స్‌లోని నాలుగు ప్రభుత్వ భూముల విలువ రు. 10 కోట్లు ఉండగా కేవలం రు. 20 లక్షలకే వాటిని క్రమబద్ధీకరించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా?

ఆ. సదరు భూమిని రిజిస్ట్రేషను విలువ కంటే తక్కువకు ఆఫరు చేయడానికి ప్రభుత్వం అంగీకరించిన విషయం కూడా వాస్తవమేనా?

ఇ. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నిర్ధేశించిన నిబంధనలలో మార్పులు చేసిన విషయం కూడా వాస్తవమేనా;

ఈ. అయితే, రాష్ట్ర ఖజానాకు వాటిల్లే నష్టం వివరాలేమిటి?

**రెవిన్యూ శాఖ మంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు)ః**

అ. లేదండీ. అయితే, జి.ఒలో నిర్ధిష్టపరచిన రేట్ల ప్రకారం 20.10.1995 తేదీగల రెవిన్యూ (అసైన్.1) శాఖ ఎం.ఎస్.నెం. 508 జి.ఒ. 19.4.2993 తేదీగల రెవిన్యూ (అసైన్.1) శాఖ ఎం.ఎస్.నెం. 515 జి.ఓల ద్వారా షేక్‌పేట మండలంలో 35 కేసులను క్రమబద్ధీకరించడమయింది.

ఆ. లేదండీ. 20-10-1995 తేదీగల రెవిన్యూ (అసైన్.1) శాఖ ఎం.ఎస్.నెం. 508 జి.ఓ., 19-4-2003 తేదీగల రెవిన్యూ (అసైన్.1) శాఖ ఎం.ఎస్.నెం.515 జి.ఒలలోని నిబంధనల ప్రకారం క్రమబద్ధీకరణను చేయడమయింది.

ఇ. లేదండీ.

ఈ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ వి. నరేందర్‌రెడ్డి: అధ్యక్షా, హైదరాబాద్ పట్టణంలో ...

మిస్టర్ స్పీకర్: స్పెసిఫిక్‌గా క్వశ్చన్ అడగండి.

శ్రీ వి. నరేందర్ రెడ్డి: అధ్యక్షా ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నాయి. కబ్జాలకు గురయ్యాయనే సాకుతో మేజర్‌గా భూములన్నిటినీ రెగ్యులరైజ్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యంగా జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు దగ్గర వాణిజ్య సముదాయంలో అక్కరకు వచ్చే ప్రైం ల్యాండ్ ఒక కాంగ్రెస్ శాసనసభ్యునికి ధారాదత్తం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. ఒక పేద వాడు యాభై గజాలు లేక వంద గజాలు ఆక్యుపై చేసుకుంటే దానిని రెగ్యులరైజ్ చెయ్యడం సాధ్యం కాదని అంటున్నారు. ఇవ్వాళ మేజర్‌గా రెండు వేల గజాల భూమిని జూబ్లి హిల్స్ చెక్‌పోస్ట్ దగ్గర ఆక్రమించుకున్న దానిని రెగ్యులరైజ్ చెయ్యడానికి ప్రయత్నిస్తున్నారు. పది కోట్ల రూపాయలు వాల్యూ చేసే భూమిని గజానికి కేవలం తొమ్మిది వేల రూపాయల చొప్పున రెగ్యులరైజ్ చేస్తున్నారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ జవహరి గారు కూడా అక్కడ గజం ముప్పై అయిదు వేలు ఉంది, ఆక్షన్ పెట్టాలని అన్నా కూడా అది వినలేదు. అతను కాంగ్రెస్ శాసనసభ్యుడు కాబట్టి అతనికి సాయం చెయ్యాలనే ఉద్దేశ్యంతో గజం 9 వేల రూపాయలకు రికమండ్ చేసారు.

ఉ.8.50

వాస్తవానికి అది పది కోట్ల రూ.లు విలువ చేసే భూమి. ఈనాడు యు.ఎల్.సి. చట్టాన్ని అడ్డం పెట్టుకుని మధ్యదళారీలు తయారయి, ప్రభుత్వంతో కుమ్మక్కై డిస్‌ప్యూట్‌లో ఉన్న భూములను కబ్జా చేసి అమ్ముకుంటున్నారు. ఇదొక పెద్ద బిజినెస్‌గా తయారయింది. మరీ ముఖ్యంగా ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇవి మేజర్‌గా జరుగుతున్నాయి. వీటి గురించి మంత్రిగారు సమాధానం చెప్పాలి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, వారు మాట్లాడుతూ స్పెసిఫిక్‌గా ఒకటి కూడా చెప్పలేదు. ఏదో ఈ ప్రభుత్వం మీద బురదచల్లే ప్రయత్నం తప్ప ఇంకొకటి కాదు. రెగ్యులరైజేషన్‌కు సంబంధించి జి.ఓ.లు తెచ్చింది ఎవరు? చంద్రబాబునాయుడుగారు ఉన్నారు, చెప్పమనండి. ఇప్పుడు ఏదో కాంగ్రెస్ ప్రభుత్వం జి.ఓ.లు ఇచ్చినట్లుగా మాట్లాడుతున్నారు. మీరే రెండు జి.ఓ.లను ఇష్యూ చేశారు. ఆ జి.ఓ.ల పరిధిలోనే రెగ్యులరైజేషన్ జరుగుతున్నది. మీరు ఏదైనా స్పెసిఫిక్‌గా ఒక ఇన్సిడెంట్ గురించి అడిగితే, దాంట్లో ప్రభుత్వం ఏదైనా తప్పు చేస్తే సమాధానం చెప్పగలను. కేవలం వారికి ఇచ్చేస్తున్నారు, వీరికి ఇచ్చేస్తున్నారని చెప్పడం ఎంతవరకు సమంజసం?

శ్రీ ఇ. దయాకర్‌రావు :స్పెసిఫిక్‌గా అడగమని మంత్రిగారు చెపుతున్నారు. అంటే ఎట్లా అడగాలి? శిల్పా మోహన్‌రెడ్డిగారు 2000 గజాల స్థలాన్ని ఆక్రమించుకుని షాపింగ్ కాంప్లెక్స్ మొదలుపెట్టారు. మీరు కూడా జూబ్లీహిల్స్ ప్రాంతంలో ఉంటారు. మీరు ఎక్కడకు వెళ్లినా అది కనపడుతుంది. ఆ స్థలం చాలా విలువైన స్థలం. ఆ విషయం చాలా మంది ఎం.ఎల్.ఏ.లకు తెలుసు. గజం రూ.9 వేలు చొప్పున 2 వేల గజాల స్థలాన్ని మీరు రెగ్యులరైజ్ చేయబోతున్నారు. ఈ స్థలాన్ని బహిరంగ వేలం ద్వారా అమ్మాలని అధికారులు సూచిస్తే, ఆ అధికారులతో శిల్పా మోహన్‌రెడ్డి తగాదా పడి, తిట్టి, సి.ఎం.పేషీకి వచ్చి డైరక్టుగా ఇప్పించుకునే ప్రయత్నం చేశారా లేదా? అక్కడ ఇప్పుడు గజం రూ.50 వేలు పలుకుతున్నది. జూబ్లీహిల్స్ లోపలే ఇంత ధర పలుకుతుంటే, ఇక మేయిన్‌రోడ్డు మీద ఎంత ధర ఉంటుందో ఆలోచించండి. శిల్పామోహన్‌రెడ్డి ఏమైనా పేదవాడా, ఏమీ లేని వాడా? జి.ఓ. ఏ ప్రభుత్వం ఇష్యూ చేసిందని కాదు.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుడు కాబట్టి ప్రభుత్వం ఏదో చేసేస్తుందని చెప్పి బురద చల్లే ప్రయత్నం ఇది. అది తప్పండీ. వాళ్ల మీద ప్రభుత్వం ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ కింద కేసు బుక్ చేయడమయింది. జడ్జిమెంట్ రావలసి ఉంది. ఇప్పటి వరకు రెగ్యులరైజేషన్ ఏమీ చేయలేదు. ఏ వ్యక్తి అయినా స్థలాన్ని ఎన్‌క్రోచ్ చేసినపుడు, దానిని రెగ్యులరైజ్ చేసేటప్పుడు, మనం విడుదల చేసిన జి.ఓ. పరిధిలో ఉందా లేదా అని చూస్తాం. చెప్పాలంటే గతంలో అనేక కేసుల్లో అడ్డగోలుగా నిర్ణయాలు చేశారు. అసలు వాటికి అర్థమే లేదు. కాబట్టి శిల్పామోహన్‌రెడ్డిగారిని ఆ విధంగా అవమానించడం, కించపరచడం సరైంది కాదు. మనం గతంలో వేలాది కేసులు చేశాము. వాటన్నింటిని జి.ఓ. పరిధిలోనే చేశాము. జి.ఓ.కు వ్యతిరేకంగా ఏదైనా జరిగితే, దాని గురించి స్పెసిఫిక్‌గా చెప్పితే చర్యలు తీసుకోవచ్చు. సంబంధిత అధికారులను శిక్షించడం జరుగుతుంది. అంతేకాని శాసనసభ్యుడు అయినంత మాత్రాన వారి సంబంధీకులకు ఎవరికీ స్థలాలు ఉండకూడదు అని చెప్పడం కరెక్టు కాదు. అది మంచి పద్ధతి కాదు.

శ్రీ కె. అచ్చన్నాయుడు : రెగ్యులరైజేషన్ గురించి మీరు ఉన్నప్పుడే కొన్ని జి.ఓ.లు ఇష్యూ చేశారని మంత్రిగారు చెపుతున్నారు. జి.ఓ.లు ఉంటాయి. అయితే అందులో ఉన్నటువంటి నిబంధనలేమిటో సభ దృష్టికి, రాష్ట్రానికి తెలిసే విధంగా గౌ.మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. జి.ఓ. ఉంది కదా అని మీ ఇష్టానుసారం చేయడం కరెక్టు కాదు. రెండవది మీరు ఒకసారి ఆలోచించాలి. మీరు అధికారంలోకి వచ్చిన తరువాత ప్రధానంగా ల్యాండ్ గ్రాబింగ్ కేసులు ఎక్కువయ్యాయి. ...

(అధికారపక్షం నుండి అంతరాయం )

ఈరోజు హైదరాబాదులోనే కాదు, రాష్ట్రంలో ఉన్న ప్రధాన పట్టణాల్లో ఉన్న అత్యంత విలువైన స్థలాలను కూడా కబ్జా చేయడం, ఆ తరువాత అధికార పార్టీ వాళ్లను పట్టుకుని, రెగ్యులరైజ్ చేసుకోవడం గత 20 మాసాలుగా జరుగుతున్నది. మేము ఉదయం పేపర్ విప్పామంటే, ఏదో ఒక ప్రాంతంలో ఇదే విధానం జరుగుతున్నది. నేను ఈ సందర్భంగా అడుగుతున్నాను అసలు రాష్ట్రంలోని ప్రధాన పట్టణాల్లో ఉన్నటువంటి ప్రధాన కూడళ్లో ఉన్న స్థలాలను మీరు ఐడెంటిఫై చేసి, వాటిని ప్రభుత్వ ఆధీనంలో ఉంచుకుని అవసరానికి ఉపయోగించుకోవాలి తప్ప, ఏదో జి.ఓ. ఉందని చెప్పి మీరు అందరికీ ధారాదత్తం చేయడం కరెక్టు విధానం కాదు.

శ్రీ జి. సాయన్న : అధ్యక్షా, జి.ఓ. నంబరు 508, 511ల ప్రకారం రంగారెడ్డి జిల్లాకు చెందిన పేద వాళ్ల ఇళ్లను రెగ్యులరైజ్ చేయమని చెప్పి గతంలో చాలా ప్రయత్నం చేశాము. అయితే 300, 500 గజాల స్థలం కూడా కాలేదు. ఈరోజు ప్రభుత్వం ఆగమేఘాల మీద జూబ్లీహిల్స్ ప్రాంతంలో గజం 50 నుండి 80 వేల రూ.లు ధర పలుకుతున్న సమయంలో రెండు వేల గజాల స్థలాన్ని మంచి హోదా ఉన్న కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒక శాసనసభ్యుడికి ఇవ్వడం పట్ల ప్రజల్లో అపోహ కల్గుతోంది.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, నేను స్పష్టంగా చెపుతున్నా. మోహన్‌రెడ్డి కాని, వారికి సంబంధించిన వాళ్లకు కాని మనం ఇప్పటి వరకు రెగ్యులరైజ్ చేసే కార్యక్రమం ప్రభుత్వం చేయలేదు. అటువంటి ఆరోపణలు తప్పు. రెండవది, ఎవరిదైనా రెగ్యులరైజ్ చేసినపుడు ఒక పద్ధతి ఉంటుంది. జి.ఓ. ఇష్యూ చేశారు. దాంట్లోని కండిషన్స్ ఫుల్‌ఫిల్ అయితే తప్ప వీలుపడదు. పేదవాళ్లకు సంబంధించి 508 జి.ఓ. కింద భూముల్ని రెగ్యులరైజ్ చేయాలి. మరి మీరు ఎందుకు చేయలేదు? నిన్నటి వరకు ఎవరు అధికారంలో ఉన్నారు? 508 జి.ఓ.ను ఇష్యూ చేసింది ఎవరు? ఎందుకు రెగ్యులరైజ్ చేయకుండా పెట్టుకుని కూర్చొన్నారు? ఈరోజు పేద వాళ్లకు సంబంధించి రెగ్యులరైజ్ చేయడం కోసం మరొక జి.ఓ. ను ఇష్యూ చేయడమయింది. దాని ప్రకారం సిసిఎల్ఏ కమీషనర్ అధ్యక్షత వహిస్తారు. రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లోని పేద వాళ్ల స్థలాల్ని రెగ్యులరైజ్ చేసే కార్యక్రమం చాలా త్వరగా జరుగుతున్నది. తరువాత ఈ ప్రభుత్వం వచ్చిన తరువాతనే ఆక్యుపేషన్స్ పెరిగిపోయాయని అన్నారు. అది మాత్రం సత్యదూరం. రేపో మాపో 304 ఒకటి వస్తుంది. అది చర్చకు వస్తే నిజంగా ప్రభుత్వ భూముల్ని ఎవరు ధారాదత్తం చేశారో అన్ని విషయాలు వస్తాయి. కొత్త శాసనసభ్యులకు తెలియకపోవచ్చు. వేలాది ఎకరాల భూమిని బతాణీలు పంచినట్లు పంచారు.

ఇక పేద వాళ్లకు ఇవ్వడానికి మీరు ఏమి మిగిల్చారు భూముల్ని? కాబట్టి కాంగ్రెస్ పార్టీ మీద అటువంటి ఆరోపణలు చేయడానికి మీకు అవకాశమే లేదని మనవి చేస్తున్నాను. మోహన్‌రెడ్డికి సంబంధించి ఎల్.జి.సి.లో కేసు పెండింగులో ఉంది. జడ్జిమెంట్ రావలసి ఉంది. ఇప్పటివరకు రెగ్యులరైజ్ చేయలేదు. అది ఇప్పటి వరకు మోహన్‌రెడ్డిదా, కాదా అనే విషయం కూడా నాకు తెలియదు. జి.ఓ. పరిధిలో ఉంటే, అందరికీ చేసినట్లుగానే అతనికీ చేయవలసి వస్తుంది. రెగ్యులరైజ్ చేసేటప్పుడు అతను కాంగ్రెస్ పార్టీ వాడా, కమ్యూనిస్టు పార్టీ వాడా, తెలుగుదేశం పార్టీకి చెందిన వాడా అని ప్రభుత్వం చూడదు. ఇప్పటి వరకు చేసిన 35 రెగ్యులరైజేషన్ కేసుల్లో కూడా వారంతా ఏ పార్టీకి చెందిన వాళ్లు అని కూడా ప్రభుత్వం చూడలేదు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : స్పీకర్ సార్, మినిస్టర్‌గారికి ఒక చిన్న సజేషన్. 1995 రేట్లను ఆధారంగా చేసుకుని రెగ్యులరైజ్ చేయాలనే ఉద్దేశ్యంతో ఆ రోజున ఫిక్స్ చేయడమయింది. అయితే గత నాలుగైదు సంవత్సరాలుగా భూముల రేట్లు విపరీతంగా పెరిగిన మాట అందరికీ తెలిసిందే. అయితే మార్కెట్ వాల్యూ కొద్దిగా మాత్రమే పెంచారు, బహిరంగ మార్కెట్‌లో మాత్రం ధరలు బాగా పెరిగాయి. రేట్లను రివైజ్ చేయడానికి ప్రభుత్వానికి పూర్తిగా అధికారం ఉంది. కాబట్టి కొత్త రేట్ల ప్రకారం రెగ్యులరైజ్ చేయడానికి చర్యలు తీసుకుంటారా?

ఉ.9.00

అర్బన్ సీలింగ్ కానివ్వండి, ఏదైనా కానివ్వండి. గవర్నమెంట్‌కు అబ్సల్యూట్ పవర్స్ ఉన్నాయి. దానిని ఎవరూ కాదనరు, క్వశ్చన్ చెయ్యడానికి కూడా వీలు లేదు. ఉన్నటువంటి రేట్లను మార్చి, లేటెస్ట్ రేట్స్ ప్రకారం రెగ్యులరైజ్ చేస్తారా లేదా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, లేటెస్ట్ రేట్స్ ప్రకారం 5 వందల స్క్వేర్ యార్డ్స్ వరకు, 1995 బేసిక్ వాల్యూ తీసుకొన్నాము, కమర్షియల్ పర్పస్ అయితే 2003 బేసిక్ వాల్యూ తీసుకొని రెగ్యులరైజ్ చెయ్యడం జరుగుతుంది. అయిదు వందల నుండి 1000 స్క్వేర్ యార్డ్స్ అయితే 50% కరెంట్ బేసిక్ వాల్యూ తీసుకోవడం జరుగుతుంది. అలాగే కమర్షియల్ పర్పస్‌కి అయితే 75% కరెంట్ బేసిక్ వాల్యూ తీసుకోవడం జరుగుతుంది. అలాగే, 1000 స్క్వేర్ యార్డ్స్ మీద అయితే కరెంట్ బేసిక్ వాల్యూ రెసిడెన్షియల్ ఏరియాస్‌లో తీసుకోవడం జరుగుతుంది, కమర్షియల్ ఏరియాలో కూడా కరెంట్ బేసిక్ వాల్యూ తీసుకోవడం జరుగుతుంది. ఇది యూనిఫార్మ్‌గా ఉంటుంది. ఒక వ్యక్తికి సంబంధించి మార్పుము. అవసరమైతే ప్రభుత్వం మార్పులు చేయడానికి ప్రయత్నిస్తుంది.

శ్రీ పి. జనార్ధన రెడ్డి (ఖైరతాబాద్): అధ్యక్షా, 508, 515 జి.ఓల ప్రకారం 35 కేసులను క్రమబద్ధీకరించడం జరిగిందని అన్నారు. ఆ కేసులలో ఎవరెవరి పేర్లున్నాయి, ఒక్కొక్కరికీ ఎంత స్థలం ఉంది, ఏ తేదీన క్రమబద్ధీకరణ చేయడం జరిగిందో తెలియజెయ్యాలని అదే విధంగా బంజారా హిల్స్‌లో గవర్నమెంట్ భూములు ఎన్ని ఉన్నాయి, ఎవరి ఆధీనంలో అవి కబ్జాలో ఉన్నాయి, ఎంత ఏరియా ఉంది, ఖబ్జాదారులపై ఏ విధమైన చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందో కూడా తెలియజెయ్యాలని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ ఇ. దయాకర రావు: అధ్యక్షా, మిత్రులు జనార్ధన రెడ్డి గారు అడిగినట్లు 35 కేసులు ఎవరెవరి పేర్ల మీద ఉన్నాయో , అవి ఏ విధంగా రెగ్యులరైజ్ చేశారో ఆ వివరాలు చెప్పాలని అదే విధంగా స్టేట్ లెవల్‌లో వక్ఫ్ ప్రాపర్టీస్, దేవస్థాన భూములు, ప్రైవేట్ ల్యాండ్స్ కొంత మంది కాంగ్రెస్ ఎం.ఎల్.ఏలు, నాయకులు ఆక్రమించుకుంటున్నారని మనం పేపర్లలో కుడా చూస్తున్నాము.

(మైక్ కట్ చేసారు)

మిస్టర్ స్పీకర్: బంజారా హిల్స్ భూముల మీద అడగండి. దీనిని డిబేట్‌గా కన్‌వర్ట్ చెయ్యొద్దు.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, 1995లో 21 కేసులు చేయడం జరిగింది. 1997 లో 7 కేసులు, 1997లో ఇంకొక కేసు, 1998 లో రెండు కేసులు, 1999లో ఒక కేసు, 2002 సంవత్సరంలో రెండు కేసులు, 2004 లో మరొక కేసు ఈ విధంగా 35 కేసులు చేయడం జరిగింది. పేర్ల జాబితా సభ్యులకు పంపిస్తాను.

క్వశ్చన్ నెం. 3989 మినిస్టర్ ఫర్ మెడికల్ అండ్ హెల్త్ ...

శ్రీ ఇ. దయాకర రావు: సార్ సార్ ....

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారు .....

శ్రీ ఇ. దయాకర రావు: సార్, మా గొంతులు నొక్కొద్దు.

శ్రీ పి. జనార్ధన రెడ్డి: సార్, సార్ ...

మిస్టర్ స్పీకర్: మీకు పంపిస్తానన్నారు కదా!

శ్రీ పి. జనార్ధన రెడ్డి: సార్, మంత్రి గారు చెప్పింది నాకు అర్థం కాలేదు, మళ్లీ ఒకసారి చెప్పమనండి.

MR. SPEAKER: Whatever relevant you asked will be given to you.

## రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్‌లో శిథిలావస్థలో ఉన పి.హెచ్.సి.

ప్రశ్న నెం. 112 (3989)

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి (మలక్‌పేట) – గౌరవనీయులైన ఆర్థిక, ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్‌లోని ప్రజా ఆరోగ్య కేంద్రం (పి.హెచ్.సి) శిథిలావస్థలో ఉన్న విషయం వాస్తవమేనా?

ఆ. అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**ఆర్థిక, ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ కె. రోశయ్య)**

అ. అవునండీ.

ఆ.	అవసరమయిన మరమ్మతులను చేపట్టడం అవుతున్నది.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి: అధ్యక్షా, హయత్ నగర్ మండలంలో దాదాపు లక్షా యాభై వేల జనాభా ఉంది. అక్కడ ప్రభుత్వ హాస్పిటల్ ఒక్కటే ఉంది. అక్కడికి రోజూ నాలుగైదు వందల మంది పేషెంట్స్ వస్తారు. అంతేకాకుండా వారానికి ఇరవై ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్స్ జరుగుతాయి. కోట్లాది రూపాయలు ఈ హాస్పిటల్ మీద ఖర్చు పెట్టారు. గత పది సంవత్సరాల నుండి ఆ హాస్పిటల్ పరిస్థితి అస్తవ్యస్థంగా ఉంది. 11.2.2004 నాడు జి.ఓ నెం. 52 ద్వారా ఒక కోటి ముప్పై అయిదు లక్షల ఆ ప్రభుత్వ ఆసుపత్రికి మంజూరు అయ్యాయి. అయితే, అతీగతీ లేకుండా ఆ హాస్పిటల్ పనికిరాని హాస్పిటల్‌గా తయారయ్యింది. ఎన్నోసార్లు నేను ప్రభుత్వం దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకొచ్చాను. అయినా చర్యలు తీసుకోలేదు. అక్కడ నిలబడడానికి కూడా లేదు.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, హయత్‌నగర్‌లో ఉన్నటువంటి పి.హెచ్.సి రెండు బిల్డింగ్స్‌లో పనిచేస్తుంది. 1963 లో ఒకటి కట్టారు రెండవది 1970లో కట్టారు. దాని ప్రాధాన్యతను నేను కూడా అంగీకరిస్తున్నాను. 1997 నవంబర్, 22వ తేదీన దీనిని 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తూ జి.ఓ జారీ చేయడం జరిగింది. అయితే భవనాల నిర్మాణం చేపట్టని మాట వాస్తవం. 11.2.2004న ఒక కోటి ముప్పై లక్షల వ్యయంతో భవనం నిర్మించాలని అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇవ్వడం జరిగింది కాని ఇంకా పని మొదలు పెట్టలేదు. ఆ ఆసుపత్రి నేషనల్ హైవేకి పక్కనే ఉంది. దానిని డెవలప్ చెయ్యాలనే మాట అంగీకరిస్తున్నాము. డి.ఎఫ్.ఐ.డి నుండి వచ్చే నిధులతో ఈ బిల్డింగ్ పనులు త్వరగా చేపట్టి పూర్తి చెయ్యాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంది. అయితే, in the mean time రిపేర్స్ కూడా కావలసి వచ్చాయి. ఏ.పి. హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ వారు ఆ చిన్న చిన్న రిపేర్స్ చేస్తున్నారు.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి: సార్, కోటి ముప్పై లక్షలు శాంక్షన్ అయ్యాయని మంత్రి గారు అంటున్నారు. రిపేర్స్ కూడా చేస్తున్నారని అంటున్నారు కాని రిపేర్స్ చెయ్యలేని పరిస్థితులలో ఆ హాస్పిటల్ ఉంది. అక్కడున్నటువంటి జనాభాకు అనుగుణంగా ఒక కోటి ముప్పై రెండు లక్షలు మంజూరు అయ్యాయి. హైదరాబాదు నగరానికి అతి సమీపంలో ఉన్నటువంటి ప్రాంతం అది. దానికి ఈ రోజు రెట్టింపు ఇవ్వాలని అదే విధంగా హాస్పిటల్ మరమ్మత్తులు కాదు దానిని పూర్తిగా నిర్మించాలని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, రిపేర్స్‌కి హెచ్చుగా ఖర్చుపెట్టి నిరుపయోగం చెయ్యడం నాకు కూడా ఇష్టం లేదు. దీనికి మినిమమ్ ఎక్స్‌పెండీచర్ చెయ్యమని మరొకసారి నేను కార్పొరేషన్‌ని అడుగుతాను. 2006-07లో తప్పకుండా కన్‌స్ట్రక్షన్‌కి చర్యలు చేపడతాము.

## తంగడి సమీపాన భీమా ప్రాజెక్టు నిర్మాణం

ప్రశ్న నెం. 113(4325)

శ్రీమతి ఎం. పద్మాదేవేందర్ రెడ్డి (రామాయంపేట)– గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ.	మహబూబ్‌నగర్ జిల్లాకు భీమా నది నుండి నీరు సమకూర్చేందుకు కర్నాటక సరిహద్దు వద్ద తంగాడి సమీపాన సంయుక్తంగా భీమా ప్రాజెక్టు నిర్మించే ప్రతిపాదన ఈ రోజు వరకు పెండింగ్‌లో ఉన్న విషయం వాస్తవమేనా?

ఆ.	ఈ విషయంలో కర్నాటక ప్రభుత్వ స్పందన ఏమిటి?

ఇ.	సదరు ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

**భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ పొన్నాల లక్ష్మయ్య)**:

అ. లేదండీ.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీమతి ఎం.పద్మాదేవేందర్ రెడ్డి: అధ్యక్షా, మంత్రి గారి సమాధానం చూస్తే చాలా బాధేస్తుంది. ముఖ్యమంత్రి గారు కళ్లతో చూస్తున్నట్లున్నారు, అందుకే లేదండీ, లేదండీ అని సమాధానాలు చెబుతున్నారు. గత ప్రభుత్వం కూడా తెలంగాణా ప్రజలను ఎడమ కన్నుతో చూసారు కాబట్టి ఎడమ దిక్కు కూర్చున్నారు. అందువల్ల తెలంగాణా ప్రజలు మూడవ కన్నును తెరవకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది.

ఉ.9.10

అధ్యక్షా, పూర్వం హైదరాబాద్ స్టేట్ ఉన్నప్పుడు నిజాం ప్రభుత్వ హయాంలో ఈ ప్రాజెక్టు ప్రతిపాదించడం జరిగింది. 1951లో వెల్లోడిగారు ముఖ్యమంత్రిగా ఉండేవారు. అప్పుడు 54 టిఎంసిల సామర్థ్యంతో రూపొందించిన ఈ ప్రాజెక్టు ప్రణాళిక సంఘం ఆమోదం కూడా పొందింది. అదే విధంగా నీటి కేటాయింపు ఆమోదం కూడా పొందింది. అయితే తరువాత జరిగిన రాష్ట్రాల పునర్విభజన కారణంగా ఈ ప్రాజెక్టును నిర్మించదలపెట్టిన తంగడి ప్రాంతం కర్ణాటకకు తరలిపోయింది. దాంతో ప్రాజెక్టు ముంపు ప్రాంతం కర్ణాటకలో ఉండటంతో వారు ముందు అంగీకరించలేదు.

మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించి అమరచింత, మక్తల్ నియోజకవర్గాల వరకు గ్రావిటీ ద్వారా తాగు మరియు సాగునీరు అందించాలని నిర్ణయించబడింది. అయితే అది 1982 వరకు పెండింగ్‌లో పడిపోయింది. ఆ విధంగా దానిని నిర్లక్ష్యం చేయడం వల్లనే ఇప్పుడు దాని మీద లిఫ్ట్ ఇరిగేషన్స్ నిర్మించి నీటిని తెచ్చుకునే పరిస్థితి వస్తోంది. గ్రావిటీ ద్వారా నీటిని తెచ్చుకునే అవకాశం ఉన్నప్పుడు ఆ దిశగా ఎందుకు ఆలోచించరు? మరోవైపు భీమా నదిపై కర్ణాటక రాష్ట్రం అక్రమ ప్రాజెక్టులు కడుతున్నది. దాని వల్ల మనం నీటిని కోల్పోతున్నాము. ఆ నీటిని మనం తెచ్చుకోవాలంటే, కర్ణాటక రాష్ట్రంతో ఒప్పందం కుదుర్చుకుని ఈ ప్రాజెక్టును మళ్లీ చేపడితే బాగుంటుంది. ముఖ్యంగా సంగంబండ వద్ద భీమా నదిపైన మన రాష్ట్రంలో లిఫ్టులు పెట్టుకుంటున్నాము. లిఫ్టుల ద్వారా నీటిని తెచ్చుకుంటే చాలా నష్టం జరుగుతుంది. లిఫ్టుల ద్వారా నీటిని తెచ్చుకోవడం అసమంజసం. గ్రావిటీ ద్వారా మనకు నీరు వచ్చే అవకాశం ఉంది.

అయితే ఇంకొక విషయం తంగడి ప్రాజెక్టు వల్ల తెలంగాణ ప్రాంతానికి రావలసిన 100 టిఎంసిల నీటిని మనం కోల్పోతున్నాము. ముఖ్యంగా మనం ఎప్పుడు కోల్పోతున్నామంటే బచావత్ ట్రిబ్యునల్ ముందు మనం సరైన వాదన వినిపించలేకపోయినందు వల్ల. దాని వల్ల తంగడి ప్రాజెక్టును మనం కోల్పోతున్నాము. మహబూబ్‌నగర్ జిల్లా ఎప్పుడూ కరవుకాటకాలకు గురయ్యే జిల్లా. ముఖ్యంగా నేను మనవి చేసేదేమిటంటే కర్ణాటకలోనూ, ఇక్కడ ఆంధ్రప్రదేశ్‌లోనూ కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నాయి. గతంలో వారు సమ్మతి తెలియచేయలేదు. కాకపోతే ఇప్పుడు ఏమిటంటే, తంగడి కంటే ఎగువ ప్రాంతంలో రెండు రాష్ట్రాలు సంయుక్తగా చేపడితే ఇప్పుడు వారు ఒప్పుకునే అవకాశం ఉంది. అప్పట్లో కూడా వారు ఒప్పుకున్నారు. కాకపోతే అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న కాసుబ్రహ్మానందరెడ్డిగారు, తమ కృష్ణా డెల్టాకు ఈ ప్రాజెక్టు వల్ల వచ్చే నీరు తగ్గిపోతుందనే ఉద్దేశ్యంతో వారు ఈ ప్రాజెక్టును రిజక్టు చేయడమయింది. అప్పుడు కూడా తెలంగాణ ప్రాంతానికి అన్యాయం జరిగింది.

నేను స్పెసిఫిక్‌గా అడుగుతాను అధ్యక్షా. కర్ణాటక రాష్ట్రంతో ఒప్పందం కుదుర్చుకుని రెండు రాష్ట్రాలు సంయుక్తగా తంగడి కంటే ఎగువ ప్రాంతంలో ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని మళ్లీ చేపట్టే అవకాశం ఉందా?

రెండవది, గ్రావిటీ ద్వారా మహబూబ్‌నగర్ జిల్లాలకు భీమా నదీ జలాలను తీసుకుని వచ్చేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఏమైనా చేస్తారా? గ్రావిటీ ద్వారా ముఖ్యంగా మహబూబ్‌నగర్ జిల్లాతోపాటు, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు తాగునీరు, సాగునీరు ఇచ్చేందుకు గాను ఆల్‌మట్టి ద్వారా హైలెవల్ లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ తీసుకుని వచ్చి, కొంత నీటిని కర్ణాటకకు, మిగిలిన నీటిని ఈ జిల్లాలకు తీసుకుని వచ్చే అవకాశం ఉంది. ప్రాణహిత నుండి మనం సుమారు 500 కి.మీ. దూరంలో సుమారు వేయి అడుగుల ఎత్తుకు మనం నీటిని లిఫ్ట్ చేసి, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు నీటిని సరఫరా చేసే బదులుగా, 1700 అడుగుల ఎత్తు పైనుండి ఆల్‌మట్టి ద్వారా నీటిని గ్రావిటీ ద్వారా అందించేందుకు హైలెవల్ లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ కొరకు ఎందుకు ప్రయత్నం చేయరు? ప్రముఖ ఇంజనీరు నిపుణులు సి.సి. పట్టాభిరామ్‌గారు కూడా ప్రతిపాదించారు. దానికి ఎందుకు రూపకల్పన చేయరు? ఆల్మట్టి ఎత్తును 519 మీటర్ల నుండి 524 కు ఇల్లీగల్‌గా పెంచిన విషయం మనందరికీ తెలిసిందే. కాబట్టి కొత్త ట్రిబ్యునల్ ముందు మనం సరైన వాదనను చేసి, మూడు జిల్లాలకు తాగునీరు, సాగునీరు ఇప్పించడానికి అవకాశం ఉంది కాబట్టి తప్పకుండా ఈ ప్రాజెక్టును చేపట్టి, ఆల్మట్టి నుండి గ్రావిటీ ద్వారా నీరు తీసుకునే అవకాశం ఉంది కాబట్టి ఆ రకంగా చర్యలు తీసుకుంటారా?

శ్రీ జి. చిన్నారెడ్డి (వనపర్తి) : అధ్యక్షా, ఆనాడు హైదరాబాద్ స్టేట్‌లో నిజాం ప్రభుత్వ హయాంలో మహబూబ్‌నగర్ జిల్లా యొక్క కరవును దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్ గవర్నమెంట్‌లో భాగమైనటువంటి గుల్బర్గా జిల్లాలో తంగడి అనే గ్రామం వద్ద భీమా నదిపైన ఈ ప్రాజెక్టును కట్టి, 100.7 టిఎంసిల నీటిని గ్రావిటీ ద్వారా మహబూబ్‌నగర్ జిల్లాలోని 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని ప్రతిపాదించడం జరిగింది. అయితే 1956లో భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడినపుడు, హైదరాబాద్ రాష్ట్రంలో ఉన్నటువంటి గుల్బర్గా జిల్లా కర్ణాటకకు పోవడం వల్ల ఈ ప్రాజెక్టు రాకుండా పోయింది. 1956, స్టేట్స్ రీఆర్గనైజేషన్ యాక్ట్ ప్రకారం, "In view of Sub Section 108(2) the scope of the earlier projects cannot be varied and Mysore isbound to supply water from those projects for the benefit of the Andhra Pradesh areas" - అని చాలా క్లియర్‌గా చెప్పడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడి 50 సంవత్సరాలు అయిన సందర్భంగా మనం స్వర్ణోత్సవాలు కూడా జరుపుకుంటున్నాము. ఇప్పటికైనా మహబూబ్‌నగర్ జిల్లాకు భూమ్యాకర్షణ ద్వారా 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ఈ భీమా ప్రాజెక్టు గురించి కర్ణాటక రాష్ట్రంతో, అక్కడ కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంది కాబట్టి, మాట్లాడి, ఈ యాక్ట్ ప్రకారం మనకు నీరు వచ్చే అవకాశం ఉంది కాబట్టి, ఈ ప్రాజెక్టు యొక్క సాధ్యాసాధ్యాలను ఒకసారి పరిశీలించవలసిందిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి ఎస్. స్వర్ణ సుధాకర్ (అమరచింత) : అధ్యక్షా, భీమా ప్రాజెక్టు పనులు ఇప్పటికే 40 శాతం అయిపోయాయి. ఏ పని చేపట్టినా మన ముఖ్యమంత్రిగారు చిత్తశుద్ధితో చేస్తారు. కాబట్టి ఇప్పుడు పద్మాదేవేందర్‌రెడ్డిగారు అన్నట్లుగా దానివల్ల ఎటువంటి ఆటంకాలు రానందు వల్ల, వారు ఇప్పుడు ఏదయితే ప్రతిపాదన చేస్తున్నారో, దానిని వీలైనంత తొందరగా చేసి, ఇప్పుడు జరుగుతున్న పనులకు ఈ ప్రాజెక్టు అడ్డు రాకుండా చూడాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా.ఎన్. జనార్దన రెడ్డి (నాగర్‌కర్నూలు): అధ్యక్షా, చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లుగా ఉంది. ఎందుకంటే భాషాప్రయుక్త రాష్ట్రాలను ఏర్పాటు చేసినపుడు, నైసర్గికరూపాన్ని ఆధారంగా చేసుకోకుండా అప్పటి నిజాం నవాబు నిర్మించదలచుకున్న ఈ భీమా ప్రాజెక్టును 1982 వరకు పెండింగులో ఉంచారు. గతంలో కర్ణాటక వారు ఈ ప్రాజెక్టును రిజక్టు చేశారు. ఈవేళ నేను మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఆనాడు తంగడి వద్ద భీమ ప్రాజెక్టును కట్టి 100 టిఎంసిల నీటిని

మహబూబ్‌నగర్ జిల్లాకు లిఫ్టు ద్వారా కాకుండా గ్రావిటీ ద్వారా ఇవ్వాలని తీసుకున్న నిర్ణయం వాస్తవమా కాదా? మేమంతా కృష్ణా ఇన్‌బేసిన్‌లో ఉన్నవాళ్లము. మాకు ఆ 100 టిఎంసిల నీటిపై హక్కు ఉంది. మా హక్కును కాపాడేందుకు 100 టిఎంసిల నీటిని అలొకేట్ చేస్తారా లేదా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, ప్రశ్నలకయితే సమాధానాలు చెప్పడానికి ప్రయత్నిస్తాను. కాని ప్రశ్నలే కాకుండా రాజకీయ నేపథ్యంలో అడిగిన వాళ్లకు నేను ఏమి చెప్పాలి? .....

(డా.ఎన్. జనార్దనరెడ్డి నుండి అంతరాయం )

Yes, I don't want to comment I don't want to get into political side. I am categorically saying. Why are you asking? Why are you interrupting me? There is no basis. There is no reason to interrupt. I have never interrupted you. I will answer all the questions. If you have patience I will answer all the questions. I am feeling sorry that this House is being mis-utilised. పాపం, గౌరవసభ్యురాలు పద్మగారిది ఈప్రశ్న.
ఉ. 9.20

సప్లిమెంటరీ ప్రశ్నలు వేసేటప్పుడు చాలా ఫాస్టుగా చెప్పారు. నాకు అర్థం కాలేదు. మళ్లీ మీతో అడిగించి చెప్పించుకున్నాను. కాని ముఖ్యమంత్రి గారు నన్నే చూస్తున్నట్లు, నేను కూడా వారినే చూస్తూ సమాధానం చెబుతున్నట్లు ఏమేమో అన్నారు వారు. నాకు ఒకటే అర్థం అవుతోంది. తొందరపాటు ప్రశ్నలో అవాస్తవాలు ముందున్నాయి. ఆలోచనలకు సమయం లేనట్లు ఉంది. this is what xxxx ప్రశ్నల ద్వారా ప్రభుత్వ పరంగా చేయవలసిన కార్యక్రమాలు చేయడంలో అభ్యంతరం లేదు. ఈ ప్రాజెక్టు మీద నిర్లక్ష్యం చేసినట్లు, గ్రావిటీ మీద వచ్చిన ప్రాజెక్టును అప్పటి ప్రభుత్వం, ఇప్పటి ప్రభుత్వం పట్టించుకోనట్లు మాట్లాడుతున్నారు. ఇది ప్లానింగ్ కమిషను అప్రూవ్ చేసినట్లు మాట్లాడుతున్నారు. ఇందులో ఏ మాత్రం వాస్తవం లేదు.

1969లో బచావత్ ట్రిబ్యునల్ ఏర్పాటు వేశారు. డ్రాఫ్ట్ రిపోర్టు 1973లో ఇచ్చారు. ఫైనల్ రిపోర్టు 1976లో ఇచ్చారు. ఈ ప్రాజెక్టు పూర్వాపరాలు ఈ విధంగా ఉన్నాయి. 1930లో అప్పటి ఓల్డ్ హైదరాబాదు స్టేట్ తంగడి వద్ద ప్రాజెక్టు కడితే బాగుంటుందని ఆలోచన చేశారు. అప్పటి గుల్బర్గా, మహబూబునగరు ఓల్డ్ హైదరాబాదు స్టేట్‌లో ఉన్నాయి. 1956లో స్టేట్స్ రీఆర్గనైజేషను అయిన తర్వాత ఈ ప్రస్తావన వచ్చింది. తర్వాత ట్రిబ్యునల్ ముందు ఒక ప్రపోజల్ పెట్టాము. 3 లక్షల 80 వేల ఎకరాలకు, అది కూడా తంగడి వద్ద మైసూరులో ఈ ప్రాజెక్టు కట్టి, నీళ్లు ఇప్పించాలనే ఉద్దేశ్యంతో మనం ప్రతిపాదన చేశాము. I will read out the Tribunal's Report for the convenience of all the Members. దీని మీద ఏమి కామెంట్ చేశారో చదువుతాను. "The Hyderabad Government contemplated construction of Bhima Reservoir Project at Thangidi in Gulbarga District for irrigating 4.00 lakh acres in Gulbarga and Mahabubnagar districts. Upon the re-organisation of the Sates in 1956, most of Gulbarga District including Tangidi fell within Mysore and Mahabubnagar district became part of Andhra Pradesh." These are the observations of the Tribunal. "After 1956 Mysore proposed Bhima Lift Irrigation scheme at Sona and the Bhima Irrigation Projectat Sonti to irrigate Gulbarga district of Mysore. At that time Andhra Pradesh according to the representation to the Tribunal proposed Bhima Project with head works at Tangidi in Mysore with extension to Mahabubnagar district of Andhra Pradesh to irrigate 3.8 lakh acres. Andhra Pradesh contends that in view of Section 108(2) of the States' Re-organisation Act of 1956, the scope of the earlier projects cannot be varied and Mysore is bound to supply water from those projects for the benefit of Andhra Pradesh Areas. Mysore denies this contention. The following issue was raised. Should any direction be given for release of water from Mysore for the benefit of Andhra Pradesh from Bhima Project." The Tribunal says, "We find that Bhima Reservoir Project and the Bhima Lift Irrigation scheme proposed by Mysore since 1956 have not yet been sanctioned by the Mysore Government." అంటే బీమా తంగాడి వద్ద ఓల్డ్ హైదరాబాదులో ప్రాజెక్టు శాంక్షను కాలేదు. None of the projects was taken up or

included in the Second Five Year Plan - అని చాలా స్పష్టంగా చెప్పింది. This is the contention of the Tribunal. So, Andhra Pradesh is not entitled to any relief under section108 for extension of irrigation facilities to Mahabubnagar district from any project at Thangidi in Mysore. అనే ఉద్దేశ్యం వారు చెప్పారు. The reason is that the scheme was not sanctioned and taken up. ఆ తర్వాత ఈ రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టు వల్ల 2 లక్షల 3 వేల ఎకరాలకు నీరు అందించడానికి కార్యక్రమాలు జరుగుతున్నాయి. అందుకే నేరుగా జూరాల ప్రాజెక్టు కూడా చేపట్టబడింది. సుమారు 1 లక్షా 2 వేల ఎకరాల సాగునీటి అవసరాలు తీర్చబడుతున్నాయి. ఆ రోజు అనుకున్న 3 లక్షల 80 వేల ఎకరాలలో ఇప్పుడు 3 లక్షల 5 వేల ఎకరాలకు నీరు అందించే కార్యక్రమాలు సాగుతున్నాయి. ఇవి వాస్తవాలు. ఆవేశంతో వేసే ప్రశ్నలకు వేరే సమాధానాలు లేవు.

శ్రీ మందాడి సత్యనారాయణ రెడ్డి (హన్మకొండ) : అధ్యక్షా, బీమా ప్రాజెక్టు కింద ఆంధ్రప్రదేశ్ ఏర్పడ్డ తర్వాత ఈ సమైక్య రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణా ప్రజల విషయంలో పట్టించుకోనందువల్ల ఈ రోజు మహబూబునగరుకు ఈ దుస్థితి వచ్చిందన్నది చారిత్రక సత్యం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడక ముందు రాష్ట్ర ప్రభుత్వం ఏ ప్రాజెక్టులకు అనుమతులు పొందిందో, నందికొండ ప్రాజెక్టు, గోదావరి బహుళార్ధ సాధక ప్రాజక్టు, బీమా ప్రాజెక్టు ఇవన్నీ అనుమతులు పొందాయి. అనుమతులు పొందిన ప్రాజెక్టులు సమైక్య రాష్ట్రంలో జరగవలసి ఉండేవి. కాని సమైక్య రాష్ట్ర ప్రభుత్వం పక్షపాత ధోరణితో బీమా ప్రాజెక్టు గురించి పట్టించుకోలేదు. ట్రిబ్యునల్ కూడా చెప్పింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యొక్క అడ్వకేట్ సరిగ్గా వాదించలేదు, తెలంగాణా ప్రయోజనాలను కాపాడ లేదు అని. గౌరవ మంత్రి గారు చదివిన ట్రిబ్యునల్ రిపోర్టులో ఉంది. కాబట్టి ఆ విషయంగా అన్యాయం జరిగింది. దీనిని సరిదిద్దుకోవాలంటే ఎత్తిపోతల అనేది పరిష్కారం కాదు. వాళ్లిచ్చినవి నడవవు. దయచేసి కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి, ఒరిజినల్‌గా తంగాడి వద్ద ఏ ప్రాజెక్టు సంకల్పించారో అక్కడే కడితే మహబూబు నగరు జిల్లాకు ప్రయోజనం కలుగుతుంది. ఆ జిల్లా అత్యంత నికృష్టమైన కరువుతో కటకటలాడుతోంది. దానికి మేలు చేసినట్లు అవుతుంది. కనుక రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం గతంలో జరిగిన తప్పులను సరిదిద్దుకోడానికి కర్ణాటకను మెప్పించి, ఒప్పించి కేంద్ర ప్రభుత్వం జోక్యంతో ఈ ప్రాజెక్టును సాధించాలని కోరుతున్నాను.

డా.జి. చిన్నారెడ్డి : అధ్యక్షా, ఒకవేళ కర్ణాటక ప్రభుత్వం తంగాడి వద్ద ప్రాజెక్టు కట్టి, మహబూబు నగరుకు నీళ్లు ఇవ్వడానికి ఒప్పుకోకపోతే, ఎందుకంటే అది ఆంధ్రప్రదేశ్‌లో భాగం కాబట్టి ఒప్పుకోకపోతే, ఆనాడు 100 టిఎంసి నీళ్లు బీమాకు కేటాయిస్తామనుకున్నారు. కనీసం ఆ నీళ్లు అయినా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇచ్చి, మహబూబు నగరు జిల్లాకు ప్రత్యేకంగా 100 టిఎంసి నీళ్లు వాడుకునే విధంగా ఈనాడు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, ఇక్కడ రెండు మూడు అంశాలున్నాయి. 108 సెక్షను కింద చదువుతాను. మా మిత్రులు గౌరవ శాసన సభ్యులు నాగం జనార్దన రెడ్డి గారు ప్రశ్న అడిగేరు. ఈ నిర్ణయం ప్రకారం 100 టిఎంసి ఉందా లేదా అని అడిగేరు. 100 టిఎంసి వాడుకోడానికి అనుమతి ఇవ్వమని ట్రిబ్యునల్ ముందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రతిపాదన పెట్టింది అది చదివి వినిపిస్తాను. ఆ ప్రతిపాదన స్టేట్స్ రీఆర్గనైజేషనులోపల తిరస్కరించబడింది. 76 నీటి ఎలొకేషన్సు పూర్తి అయ్యాయి. మళ్లీ ట్రిబ్యునల్ ఏర్పాటు చేయబడింది. Any re-allocation can only be done after the Tribunal gives its verdict. ఇది ప్రస్తుతం ఉంది. తర్వాత 2 రాష్ట్రాలు ఒప్పందం చేసుకుని, తంగాడి వద్ద ప్రాజెక్టు కట్టి గ్రావిటీ ద్వారా నీళ్లు తేవాలని సభ్యులు కోరుతున్నారు. సత్యనారాయణ రెడ్డి గారు, పద్మా దేవేందర్ రెడ్డి గారు, చిన్నారెడ్డి గారు. మనం చూస్తున్నాం అధ్యక్షా. అల్మట్టి విషయంలో మొదట చెప్పినట్లుగా 519 వరకూ ఉంది. 520 వరకూ కూడా నిర్మాణం కాలేదు. అల్మట్టి విషయంలో మనకు సమస్యలు వస్తే, అంతర్‌రాష్ట్ర వివాదాలు పరిష్కరించుకుని వేరే రాష్ట్రాలనుంచి నీరు తెచ్చుకోడానికి మనకు ఎన్ని సమస్యలు వస్తున్నాయో తెలుసు. వేరే రాష్ట్రం నుంచి నీళ్లు తెచ్చుకోవడంలో సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని మనకు

తెలుసు. అందువల్ల అది సాధ్యం కాకపోవచ్చునని ప్రభుత్వానికి ఆలోచన ఉంది. అందుకని వేరే ఉద్దేశ్యాలు దీనికి ఆపాదిస్తున్నారు. ఉదాహరణకు ఆర్‌డిఎస్‌లో 5 వేల ఎకరాలకు కర్ణాటక నీళ్లు వాడుకోవలసి ఉంటే, అధికంగా వాడుకున్నారు. తుంగభద్ర విషయంలో కూడ హెచ్ఎల్‌సి, ఎల్ఎల్‌సికి మనకు రావడానికి ఎన్ని అవస్థలు పడుతున్నామో, అటువంటి సందర్భంలో వేరే రాష్ట్రంలో ప్రాజెక్టులు కట్టి గ్రావిటీ ద్వారా నీళ్లు తీసుకువచ్చే విషయం సరైన ఆలోచన కాదని, ఇది వారి విజ్ఞతకే వదలి వేస్తున్నాను. ప్రాంతాల మధ్య అభిప్రాయ భేదాలు రాష్ట్రాలకు రాష్ట్రాలకు మధ్య కలుగుతున్న జల వివాదాల మధ్య ఇది మంచిది కాదని మేము అనుకుంటున్నాము.

ఉ. 9 . 30

గతంలో మహబూబ్ నగర్ జిల్లాకు ఈ రోజు డా . వై ఎస్ రాజశేఖర రెడ్డిగారు ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత పెండింగ్ లోవున్నవాటిని, ఆలోచనలో ఉన్నవాటిని, అమలుకానివి, శిలాఫలకాలకు పరిమితం అయన నాలుగు ప్రాజెక్టులు, 8 లక్షల ఎకరాలకు నీరు అందించి వీటిని పూర్తి చేస్తామని సభదృష్టికి తెస్తున్నాను . మిత్రులు చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకున్నారు అని అన్నారు . వాస్తవంగా అది మాకు వర్తించదు . దాని గురించి రాజకీయంగా చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకున్న విధంగా వారు ఉంటే మేము ప్రాజెక్టులు కడుతుంటే సకాలంలో ఎందుకు కట్టడం లేదు, తొందరగా కట్టడం లేదు . లేక ఇట్లా చేస్తే బాగుంటుంది అని సలహా ఇస్తున్నారు . ఇది మంచిది కాదు .

డా . ఎన్ జనార్ధన రెడ్డి : అధ్యక్షా, లక్ష్మయ్యగారు మేము చెప్పింది సరిగా అర్థం చేసుకున్నట్లు లేదు .

( అంతరాయం )

చిన్నారెడ్డిగారు రాసి ఇస్తే నేను చదువుతాను . మహబూబ్ నగర్ జిల్లా వెనుకబడిన జిల్లా . పాలమూరు జిల్లా అంటే లేబర్‌కు ప్రసిద్ధి . అటువంటిది భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటుచేసినపుడు నైసర్గికంగా ఆలోచించకుండా గుల్బర్గాను మైసూరు రాష్ట్రానికి ఇవ్వడం వలన కంది దగ్గర ప్రాజెక్టు కట్టలేకపోయిన పరిస్థితి ఉందని , చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకున్నట్లుగా ఉందని అంటే, దానికి వేరే ఉద్దేశ్యంతో మాట్లాడడం మంచిది కాదు .

## పరిశ్రమలలో కార్మికులు, పనివారల భద్రత

**ప్రశ్న నెం.114(3995)**

Sri P. Shankar Rao (Shadnagar) - Will the Minister for Labour, Employment, Training and Factories be pleased to state:

a) whether it is a fact that most of the industries are taking eye wash precautionary measures towards the safety of the workers and labours in getting the ISO 9001 Certificate;

b) whether it is a fact that nearly 200 workers of Hartex Rubber, Bollaram have been seriously effected on consuming most contaminated food in the canteen due to lack of supervision by the Inspector of Factories; and

c) if so, the action taken by the Government in this regard?

**MINISTER FOR LABOUR (SRI G. VINOD) :**

a) No Sir. It is not correct. ISO 9001 Certificate is issued to the industry only for quality management systems. However, action is being taken against the industries which are not implementing the safety measures towards the safety of the workers.

b) It is a fact that 99 workers were hospitalized and other affected workers were treated as out - patients for suspected food poisoning due to contaminated food consumed in the canteen of M/s. Hartex Rubber Limited, IDA, Bollaram, Medak District due to lack of supervision by the canteen managing committee of the Company.

c) Prosecution has been launched against the management for not maintaining the canteen in hygienic conditions.

MR. SPEAKER : It is half past nine now. From now on, single person's supplementaries.

శ్రీ పి శంకర రావు ః అధ్యక్షా, in an answer to (a), it is stated that however action is being taken against the industries which are not implementing the safety measures. In an answer to (b), it is stated that due to contaminated food consumed in the canteen of M/s. Hartex Rubber Limited, IDA, Bollaram, Medak District due to lack of supervision by the canteen Managing Committee of the Compnay. In an answer to (c), it is said that prosecution has been launched against the management for not maintaining the canteen in hygienic conditions. What kind of prosecution has been launched, when and what date?

SRI G. VINOD : The Hon'ble Member has asked as to what action has been taken. Speaker Sir, in the year 2004, 4971 inspections have been made and in the year 2005, 5280 inspections have been made. As far as the action is concerned, the number of prosecutions carried out by the Department in the year 2004 have been 188 and in the year 2005, it is 148. As far as the action taken by the officers concerned with the Management, we have booked a case with them on 28-9-2005 by the Deputy Chief Inspector of Factories. He has visited the factory and booked a case against this company. Since the Company has to take the following steps relating to the commitment by the Management, all canteens in the industries are statutorily required to constitute a Canteen Management Committee with equal number of representatives from the Management as also the workers. It is primarily the responsibility of the Canteen Management Committee to supervise the quality of foodstuffs being served in the factory. The Canteen Management Committee constituted by Hartex Rubber Limited has been headed by the Deputy General Manager, Operations, Mr. A.N. Ghoshal. A show cause notice has been issued by the Food Inspector, Sangareddy on 5-10-2005 under Prevention of Food Adulteration (PF) Act and Rules have been made thereunder. A show cause notice has been issued for violation of certain provisions under the Act and the Rules of the maintenance of canteen and other provisions is being taken up. A case has been filed before the Judicial First Class Magistrate, Mobile Court, Medak on 24-11-2005. The factory has been visited twice by the Deputy Chief Inspector of Factories on 6-12-2005 and it was found that the factory has been renovated and improved in terms of the requirement of hygienic conditions.

## అర్హులైన పేదవారికి ఇళ్ల స్థలాలు

ప్రశ్న నెం .115(4001)

సర్వశ్రీ చాడ వెంకట రెడ్డి, జి. దేముడు (చింతపల్లి), పి . వెంకట రెడ్డి (మునుగోడు), షేక్ నాజర్ వలీ (విజయవాడ పశ్చిమ), ఆర్ .రవీంద్రకుమార్ (దేవరకొండ), పి . వెంకటేశ్వర్లు (బూర్గంపహాడ్) – గౌరవనీయులైన రెవిన్యూ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ . రాష్ట్రంలో అర్హతగల పేదలందరికీ ఇళ్లస్థలాలను ఇచ్చేందుకు ప్రభుత్వం ఏదేని కార్యాచరణ ప్రణాళికను రూపొందించిందా?

ఆ. అయితే, ఆ వివరాలేమిటి?

రెవెన్యూ శాఖామంత్రి (ధర్మాన ప్రసాదరావు)ః

అ . రాష్ట్రంలో అర్హతగల పేదలందరికీ ఇళ్లస్థలాలను ఇచ్చేందుకు ఎట్టి కార్యాచరణ ప్రణాళికను ప్రభుత్వం రూపొందించలేదు .

ఆ . అయితే, హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాలు మినహా ప్రభుత్వభూమి లభ్యతకు లోబడి అర్హతగల పేదలకు ఇళ్లస్థలాల పట్టాలిచ్చేందుకు రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లందరికీ ఇప్పటికే స్థాయీ ఉత్తర్వులను జారీ చేయడమయింది .

గత 10 సంవత్సరాలలో 62,064 ఎకరాల 16సెంట్ల ప్రభుత్వభూమిని 21,72,286 మంది లబ్ధిదార్లకు ఇళ్లస్థలాలుగా పంపిణీ చేయడమయింది .

శ్రీ చాడా వెంకట రెడ్డి ః అధ్యక్షా, మనం ఇందిరమ్మ రాజ్యంలో వున్నామని అనుకుంటున్నాము . ఇండ్లస్థలాలకు సంబంధించి మంత్రిగారి సమాధానంలో కార్యాచరణ ప్రణాళిక రూపొందించకుండా అర్హులైన వారికి ఇండ్లస్థలాలు ఎట్లా ఇస్తారని ప్రశ్నించారు . ఇందిరమ్మగారు 20 సూత్రాల కార్యక్రమం ద్వారా నివేశన స్థలాలు, ఇండ్లు పేదవారికి బ్రహ్మాండంగా కట్టారు . ఈ రోజు కార్యాచరణ ప్రణాళిక లేకపోవడం ప్రభుత్వానికి దూరదృష్టి లేదని సూచిస్తున్నాయనేది నేను అభిప్రాయపడుతున్నాను . రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో ఎన్ని దరఖాస్తులు వచ్చాయి ? అర్హులైన వారి జాబితాను సిద్ధం చేశారా ? ఎంతమంది అర్హులను గుర్తించారు ? అగే మిగతా జిల్లాల్లో ప్రభుత్వ భూములు ఇండ్లస్థలాలుగా ఇవ్వాలనే ఆలోచన ఉన్నదని , కలక్టర్లకు ఉత్తర్వులు ఇచ్చినట్లు సమాధానంలో మంత్రిగారు చెప్పారు . మిగతా జిల్లాల్లో ఇండ్లస్థలాలు సేకరించి ఇవ్వడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తుందా లేదా అని మీద్వారా అడుగుతున్నాను .

శ్రీ ధర్మాన ప్రసాద రావు ః అధ్యక్షా, హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాల్లో మినహాయించి మిగిలిన అన్ని జిల్లాల్లో కూడా గతంలో ఇండ్లపట్టాలు ఇచ్చే కార్యక్రమం రాష్ట్రంలో కొనసాగుతోందో అదే విధంగా కొనసాగుతున్నది . గవర్నమెంట్ భూములైతే నేరుగా ఇవ్వడం, ఎక్వయిర్ చేయవలసి ఉంటే వెల్ఫేర్ డిపార్ట్మెంట్స్ ద్వారా సేకరించడం జరుగుతుంది . ఆ కార్యక్రమానికి ఎక్కడా ఆటంకం కలిగించేది లేదు . హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు సంబంధించి సమస్య ఏమిటంటే, భూమి కొంత అందుబాటులో లేని విషయం సభ్యులకు తెలుసు . దీనివలన ఆ రెండు జిల్లాల్లో పరిశీలన జరపాలని తాత్కాలిక బ్యాన్ పెట్టాము . భూమి తక్కువగా ఉన్నపుడు ప్రభుత్వం వన్ ప్లస్ త్రీ విధానంలో నిర్మాణం చేసి అర్హులైన పేదలకు ఇచ్చే కార్యక్రమం చేస్తుంది . భవిష్యత్తులో భూమి ఎవైలబిలిటీని బట్టి చేయడం జరుగుతుంది . ఇప్పటికి అయితే ఈ రెండు జిల్లాలో పేదలకు భూమి పట్టాలు ఇచ్చే కార్యక్రమం అనుమతించడంలేదు .

శ్రీ చాడా వెంకట రెడ్డి ః అధ్యక్షా, స్పెసిఫిక్‌గా అడిగాను . హైదరాబాద్, రంగారెడ్డి ఈ రెండు జిల్లాల్లో ఇండ్లస్థలాలు కావాలని ఎన్ని లక్షల దరఖాస్తులు వచ్చాయి ? వచ్చిన దరఖాస్తులను స్క్రూటినీ చేశారా ? అర్హులు ఎంతమంది వున్నారని అడిగాను . దానికి సమాధానం రాలేదు .

ఉ.9.40

మంత్రిగారు చెబుతున్నది, ల్యాండ్ అక్విజిషన్ ద్వారా భూమిని సేకరించి అన్ని జిల్లాలలోనూ పంపిణీ చేసే ఆలోచన వున్నట్లుగా చెబుతున్నారు. అయితే ఇళ్ల స్థలాలను ఇచ్చేందుకై భూమిని సేకరించడానికి ఒక్కొక్క జిల్లాకు ఎన్ని నిధులను

కేటాయించారు ? ఒకవేళ మీరు నిధులను విడుదల చేయకపోతే ఎప్పుడు చేస్తారు ? ఎందుకంటే మేము జిల్లాలకు వెళ్లినపుడు ప్రజలు మమ్మల్ని అడుగుతున్నారు. నిధులు లేని పరిస్థితులలో మీరు భూసేకరణ ఎట్లా చేద్దామని అనుకుంటున్నారు ?

మంత్రి గారి సమాధానంలో ' గత 10 సంవత్సరాలలో 62,064 ఎకరాల 16 సెంట్ల ప్రభుత్వ భూమిని 21,72,296 మంది లబ్దిదార్లకు ఇళ్ల స్థలాలుగా పంపిణీ చేయడమైంది. ' అని చెప్పారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎన్ని ఇళ్ల స్థలాలను ఇచ్చారు ? అసలు మీకు డిమాండ్ ఎంత వుంది, ఆ డిమాండ్‌ను ఎట్లా ఫుల్‌ఫిల్ చేస్తారు ? ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎన్ని లక్షల మందికి ఇళ్ల స్థలాలను ఇచ్చారో చెప్పాలని నేను స్పెసిఫిక్‌గా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అట్లాగే ఇళ్ల స్థలాలను ఇచ్చేందుకై జరిపిన భూ సేకరణకు ఈ ప్రభుత్వం ఎంత డబ్బును ఖర్చు పెట్లింది, ఏ జిల్లాకు ఎంత డబ్బులు ఇచ్చారు ?

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, భూ సేకరణ కార్యక్రమం, నిధులు విడుదల వ్యవహారం అనే విషయాలను రెవిన్యూ డిపార్ట్‌మెంట్ నేరుగా చూడదు. వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ నిధులను సమకూరుస్తుంది. భూమిని సేకరించే కార్యక్రమాన్ని మాత్రం రెవిన్యూ డిపార్ట్‌మెంట్ చూస్తుంది. స్పెసిఫిక్‌గా ఎంత సేకరించారు, ఎంత ఖర్చు పెట్టారు అని గౌరవ సభ్యులు మరీ పట్టుదలగా అడుగుతున్నారు కాబట్టి వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌ను అడిగి పూర్తి సమాచారంతో రావడం జరుగుతుంది. ఇక రంగా రెడ్డి, హైదరాబాదు జిల్లాలకు సంబంధించి అప్లికేషన్లను ప్రాసెస్ చేయకపోవడానికి గల కారణం, ప్రభుత్వ భూమి చాలా పరిమితమైపోయింది. మన దగ్గర వున్నంత వరకూ ఇచ్చేసాము. ఇంకా మన దగ్గర మిగిలి వున్న భూములను ఇచ్చే విషయంలో ఎటువంటి పద్ధతులను అనుసరించాలనే విషయంపై ఇంకా నిర్ణయం సరిగా తీసుకోలేదు. అందువల్ల అప్లికేషన్లను ప్రాసెస్ చేయలేదు. సందర్భం వచ్చినపుడు ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చే విషయంలో ఒక అభిప్రాయానికి ప్రభుత్వం వచ్చినపుడు అప్లికేషన్లను ప్రాసెస్ చేసి, అర్హులైన పేదలందరికీ ఇస్తాము. ప్రస్తుతం ఇళ్ల స్థలాలు, పట్టాలు ఇచ్చే కార్యక్రమం ప్రభుత్వం వద్ద లేదు.

( సి.పి.ఐ., సి.పి.ఎం., తెలుగుదేశం సభ్యులచే అంతరాయం )

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారి సమాధానం ఎట్లా వుందంటే, అందని ద్రాక్ష లాగ వుంది. పేదవారికి ఇళ్ల స్థలాలకు సంబంధించి, రంగారెడ్డి జిల్లాలో ఎన్ని దరఖాస్తులు వచ్చాయని అడిగితే చెప్పలేని పరిస్థితులలో వున్నారు. కలెక్టరుగారు 5 లక్షల అప్లికేషన్లు వచ్చాయని చెబుతున్నారు. మరి ఆ సమాచారాన్ని మంత్రి గారు ఎందుకు చెప్పలేరు ? అదే విధంగా మండలాలలో ఎం.ఆర్.ఒ.లకు ఎన్ని అప్లికేషన్లు వచ్చాయి ? ఆ దరఖాస్తులపై, ఈ ప్రభుత్వం ఏమైనా భూ సేకరణకు సంబంధించిన అంశంపై పరిశీలన చేస్తుందా ? స్పెసిఫిక్‌గా చెబితే బాగుంటుంది కదా.

( శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డిచే తీవ్ర అంతరాయం )

MR. SPEAKER : Let me make the issue very clear. Let me set the records straight. Please take your seats. Ranga Reddy Garu, you please take your seat. Will you take your seat? I am not disputing the importance of the question. As a principle, after 9.30 a.m., it is single person's supplementaries. ఈ సింగిల్ సప్లిమెంటరీని ఎందుకు పెట్టామంటే, to ensure that at least the question hour is completed. If you think the question is of utmost importance where the entire House views have to be taken, it cannot be taken up in the question hour. It has to be taken up in some other form. The matter is very clear. As per your convenience, you cannot interpret. We have made it very clear that at 9.30 a.m., the curtain will fall. After 9.30 a.m., only single supplementaries. This has been decided to ensure that all the questions are taken up.

( తెలుగుదేశం సభ్యులచే అంతరాయం )

ప్రాధాన్యత వుందనుకుంటున్నాం కాబట్టే, వారు అడిగిన ప్రశ్నకు మంత్రిగారు సమాధానం చెబుతున్నారు. చెబుతూ, he also added that this question relates to two to three other ministries. Let the Minister complete.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, వెంకట రెడ్డిగారు పేదలకు సంబంధించిన ంగృహ నిర్మాణ కార్యక్రమానికి ంకాని, పట్టాలను ఇచ్చే విషయానికి సంబంధించి కాని ఈ ప్రభుత్వానికి ఎటువంటి అవగాహన, ఆలోచన లేదనే పద్ధతిలో మాట్లాడుతున్నారు, అది కరెక్ట్ కాదని మనవి చేస్తున్నాను. మొత్తం దేశంలోనే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు నిర్మిస్తున్న గృహ నిర్మాణ విషయంలో, అన్ని రాష్ట్రాల కంటే ప్రథమ స్థానంలో వుంది. ఎందుకంటే పట్టాలు ఇచ్చే కార్యక్రమాల వల్ల ఏ పేదలకు ఎన్ని ఇళ్లు సమకూరాయి అనే విషయం అందరికీ తెలుసు. మరి అర్హులు కాని వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చి, తిరిగి వారు అమ్ముకునే కార్యక్రమాన్ని ఎందుకు ఎంకరేజ్ చేస్తున్నారు ? అందువల్ల ఏమి ఉపయోగం ? అర్హులైన వారికి ఇళ్ల పట్టాలను ఇచ్చే బదులుగా ఇళ్లు నిర్మించి ఇచ్చే కార్యక్రమాలను ఈ ప్రభుత్వం అమలు చేస్తోంది.

ప్రభుత్వం ఇళ్లు నిర్మించి ఇస్తుంటే మీరు ఇళ్ల స్థలాల పట్టాలకు మాత్రమే ఎందుకు పరిమితమవుతున్నారు ? ఎందుకు మీరు ఆందోళన చెందుతున్నారు ? ల్యాండ్ గ్రాబర్లను ఎంకరేజ్ చేసే కార్యక్రమం ఈ ప్రభుత్వ హయాంలో ఎప్పుడూ జరగదు. ప్రస్తుతం ఇళ్ల స్థలాలను ఇచ్చే కార్యక్రమాన్ని ప్రభుత్వం నిలుపుదల చేసింది. ఎవరు ప్రభుత్వ భూమిని ఆక్యుపై చేస్తే వారికి ఇచ్చే కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం చేయదు. ఇక జిల్లాలకు సంబంధించిన వివరాలను అడిగారు, ఆ వివరాలను తెప్పించి, ప్రతి జిల్లాలో వచ్చిన అప్లికేషన్ల వివరాలను తెప్పించుకుని, వెంకటరెడ్డి గారు ఇంకా ఇతర సభ్యులు ఎవరైనా కోరితే, వారికి ఇచ్చే ఏర్పాటు చేస్తాము, ఇందులో దాపరికమేముంది ? ప్రభుత్వ విధానం చాలా స్పష్టంగా వుంది.

( సి.పి.ఐ., సి.పి.ఎం . సభ్యుల నుంచి అంతరాయం )

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, నేను అడిగిన ప్రశ్న వేరు. ప్రభుత్వం ఇళ్లు నిర్మించి ఇచ్చే కార్యక్రమాన్ని మేము తప్పు పట్టడం లేదు, ప్రభుత్వం ఆ విధంగా చేయడంలో మాకు అభ్యంతరమూ లేదు. ఇళ్ల స్థలాల విషయం మీద ఏ జిల్లాకు ఎంత డబ్బు కేటాయించారు అంటే, ఇది సోషల్ వెల్ఫేర్‌కు సంబంధించిందని మంత్రిగారు అంటున్నారు. మరి ఇళ్లు మాత్రం వారివా ? అది కూడా గృహనిర్మాణ శాఖకు సంబంధించింది కదా. వాస్తవంగా రంగారెడ్డి, హైదరాబాదు జిల్లాలలో ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, అందులో అర్హులైన వారి జాబితాను తయారు చేసారా, ఎన్నిటిని క్లియర్ చేసారని అడుగుతున్నాను. మిగతా జిల్లాలకు సంబంధించిన సమాచారాన్ని తెప్పించుకుని ఇస్తామని అన్నారు. సమాచారం లేకపోతే పరవాలేదు. కాని రంగారెడ్డి, హైదరాబాదు జిల్లాలకు సంబంధించి స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను, దానికి సమాధానం చెప్పమనండి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : రంగారెడ్డి, హైదరాబాదు జిల్లాలకు సంబంధించి ప్రభుత్వం యొక్క విధానాన్ని నేను స్పష్టంగా చెప్పాను. నా ఉద్దేశ్యం ఏమిటంటే, రంగారెడ్డి, హైదరాబాదు జిల్లాలకు సంబంధించి, ఫైనల్ డెసిషన్ తీసుకోవడం జరిగితే, అప్లికేషన్లను ప్రాసెస్ చేసి అర్హులైన వారి జాబితాను తయారు చేస్తాము. నేరుగా ఇళ్ల స్థలాలను ఇచ్చే కార్యక్రమాన్ని ప్రభుత్వం నిలుపుదల చేసింది. ఆ విషయాన్నే నేను గౌరవ సభ్యులకు తెలియజేసాను.

ఇళ్ల స్థలాలనే ప్రక్రియ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించింది. సుమారు 10 కోట్లు అన్నట్లుగా చెప్పారు. నేను ఎప్పుడూ ఖచ్చితమైన సమాచారాన్ని ఇచ్చే ప్రయత్నం చేస్తాను. తప్పుడు ఫిగర్స్‌ను చెప్పడం నాకు ఇష్టం వుండదు. వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఈ సంవత్సరం ఏ మేరకు నిధులను కేటాయించిందనే వివరాలను సేకరించి సభ్యులకు పంపిస్తాను. అట్లాగే జిల్లాలకు సంబంధించిన వివరాలనుకూడా అడిగారు, ఆ వివరాలను కూడా నేను గౌరవ సభ్యులకు పంపిస్తాను.

ఇక హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాలకు సంబంధించిన వివరాలను అడిగారు, వారు కోరినట్లుగా తప్పకుండా పంపిస్తాను. మాకు వచ్చిన అప్లికేషన్లన్నిటినీ మేము అట్లాగే పెట్టుకోవడం జరిగింది, స్క్రూటినీ జరపలేదు. ఫైనల్ డెసిషన్ తీసుకున్న తరువాత, పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వడానికి భూమిని సేకరించడమా లేక ప్రభుత్వ భూమిని ఇవ్వడమా అనేది ఒక నిర్ణయానికి వస్తే, తప్పకుండా ఆ నిర్ణయం మేరకు వచ్చిన అప్లికేషన్లను స్క్రూటినీ చేసి అర్హులైన వారి జాబితాను తయారు చేయడం జరుగుతుంది.

( ప్రతిపక్ష సభ్యులచే తీవ్ర అంతరాయం )

MR. SPEAKER : Nothing more. I am sorry. Take your seats. That is enough. It cannot be allowed. Please take your seats.

(INTERRUPTIONS)

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, నేను స్పెసిఫిక్‌గా అడిగాను. ఈ ప్రభుతం అధికారంలోకి వచ్చిన తరువాత ....

మిస్టర్ స్పీకర్ : మీరు నిరసన తెలుపుతానని అన్నారు. The issue is closed now. Yes, you can only register your protest.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, నా అభిప్రాయం ఏమిటంటే, ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకునే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ రాష్ట్రంలో ఎన్ని లక్షల మందికి ఇళ్ల స్థలాలను ఇచ్చారు, అందులో ప్రభుత్వ భూమిని ఎంత ఇచ్చారు, కొనుగోలు చేసి ఎంత ఇచ్చారు అనే వివరాలను అడిగాను. ప్రభుత్వ భూమని ఎంత ఇచ్చారని అడిగితే సమాధానం చెప్పలేదు. ఈ ప్రభుత్వం చెప్పేదానికీ చేసే దానికీ పొంతన లేదు. సరియైన సమాధానం ఇవ్వాలని అడుగుతున్నాను. వారు సరియైన సమాధానం చెప్పనందుకు నిరసనగా నేను ప్రొటెస్ట్ చేస్తున్నాను. రంగారెడ్డి, హైదరాబాదు జిల్లాలకు సంబంధించి సరియైన సమాధానం రాలేదు. దానికి నిరసనగా నేను కూర్చుంటున్నాను.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, ఇది మా జిల్లాలో చాలా సీరియస్ ఇష్యూ. మినిస్టర్‌గారు ఏమి చెబుతున్నారంటే, మేము రంగారెడ్డి జిల్లాకు, హైదరాబాదు జిల్లాకు సంబంధించి ఇంత వరకూ ఏమీ పాలసీ తీసుకోలేదు కాబట్టి పాలసీ అయిన తరువాత ఏమి చేయాలో ఆలోచన చేస్తామని చెబుతున్నారు. ఈ ప్రభుత్వం వచ్చి 2 సంవత్సరాలు కావస్తోంది. గుడిసెలలో పేద ప్రజలు చలికి చస్తున్నారు. ఒకరు కాదు, ఇద్దరు కాదు, మా ఇన్‌ఫర్మేషన్ ప్రకారంగా 5 లక్షల అప్లికేషన్లు వస్తే, కనీసం వాటిని ప్రాసెస్ కూడా చేయలేదు.

ఉ.9.50

ఆల్‌రెడీ ప్రాసెస్ కాబడిన అప్లికేషన్స్ ఉన్నాయి. పట్టాలు రెడీ చేసిన వాటిని నిలిపివేశారు. మీరు ఉద్యోగస్థులకు, ఎమ్.ఎల్.ఏ.లకు, ఎమ్.పి.లకు ఎవరికిపడితే వారికి రంగారెడ్డి జిల్లాలో స్థలాలు ఇస్తున్నారు. పేద వారు, బ్రతుకుదెరువు కోసం వచ్చిన వారు, చాలా మంది ఉండడానికి ఇళ్లు లేక ఎంతో బాధపడుతున్నారు. పెండింగ్ ఇష్యూ రిజాల్వు చేయకుండా, ప్రాసెస్ చేయకుండా, ఆల్‌రెడీ ప్రాసెస్ చేసిన వాటికి పట్టాలు కూడా ఇవ్వడం లేదు. హౌసింగ్‌కి సంబంధించి కార్యక్రమాలను నిలుపుచేసినందుకు మా ప్రొటెస్టు తెలియజేస్తున్నాము. ఇప్పటికైనా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ఇళ్ల స్థలాల కొరకు అప్లై చేసుకొన్న వారు ఎంత మంది ఉన్నారని అడిగితే, ఇంకా లెక్క తెలియలేదని అంటున్నారు. ఆ లెక్కల్లోకి పోలేదని అంటున్నారు. ఇళ్ల కోసం పెద్దఎత్తున పోరాటాలు జరుగుతున్నాయి. వేలాది ఎకరాల ప్రభుత్వ భూమి రంగారెడ్డి జిల్లాలో ఉంది. దీనిని కారు చౌకగా పెద్దలు ఆక్రమించుకొంటున్నారు. పేదలకు ఇవ్వాల్సిన ఇళ్ల విషయంలో సి.పి.ఎమ్. ప్రార్టీ పోరాటం చేస్తున్నది. రాజుగారి గుర్రము గాడిదైపోతే ఎట్లా. రోజు రోజుకి గుర్రం మరింత బలిష్ఠం కావాలి. ప్రభుత్వం ఈ విధంగా చేయడం సరైంది కాదు. పేదలను

నిర్లక్ష్యం చేయడం మంచిది కాదు. హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాలో ఇళ్ల నిర్మాణానికి సంబంధించి, ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నది. రెండు సంవత్సరాలైనా వీరికి సంబంధించిన లెక్కలు లేకపోవడానికి నిరసనగా మా పార్టీ తరఫున ప్రొటెస్ట్ చేస్తున్నాము.

శ్రీ నాయని నర్సింహారెడ్డి (ముషీరాబాద్):- అధ్యక్షా, ఆంధ్రా రాష్ట్రానికి హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాలు చాలా ప్రధానమైనవి. అన్ని జిల్లాల నుండి ప్రజలు వలస వస్తుంటారు. ముఖ్యంగా పాలమూరు కార్మికులు చాలా పేద వారు. వారికి పట్టాలు ఇచ్చే నిమిత్తం ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదంటే ఆశ్చర్యంగా ఉంది. ఈ విషయంలో తొందరగా నిర్ణయం తీసుకొని పేద వారికి ఇళ్లు ఇవ్వాలి. హైదరాబాదులో ఉన్న భూములను ఎవరెవరో కబ్జా చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే పరిశీలించి ఇప్పటికైనా ప్రభుత్వ భూములు పేద వారికి పట్టాలు ఇచ్చే కార్యక్రమాలు చేయాలని కోరుతున్నాను.

جناب محمد مقتداء خان ۔ محترم اسپیکر صاحب میں آپ کے ذریعہ حکومت کے علم میں یہ بات لانا چاہتا ہوں کہ حیدرآباد و رنگا ریڈی کے غریب لوگوں کو رہنے کیلئے مکانات دیئے جانے چاہیئے لیکن ابھی تک اس بارے میں جب جب سوال کرتے ہیں تو منسٹر صاحب ہمیں گمراہ کررہے ہیں ۔ چراغ تلے اندھیرا ہوگیا ہے ۔ شہر حیدرآباد میں اسمبلی بھی آتی ہے یہاں کے غریب لوگ سردی میں سکڑ رہے ہیں اور بارش میں بھیگ رہے ہیں منسٹر صاحب کو اس تعلق سے سوچنے کا موقع نہیں مل رہا ہے۔ ہماری گذارش ہیکہ حیدرآباد اور رنگاریڈی میں جو بھی غریب لوگ ہیں انہیں فوری مکانات دیئے جائیں ۔ منسٹر صاحب صرف جواب دے کر ہمیں گمراہ کررہے ہیں ۔ ہماری پارٹی اس کے خلاف protest کرتی ہے ۔

శ్రీ జి.కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్) :- అధ్యక్షా, ఈ రోజు పేద వారికి సబంధించి ఇళ్లు కట్టుకోడానికి గాను ఇళ్ల పట్టాలను ఇవ్వాల్సిన నైతిక బాధ్యత ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికైన అన్ని ప్రభుత్వాల పైన ఉంది. రాష్ట్ర రాజధాని నగరం, రంగారెడ్డి జిల్లాల్లో, ఇళ్ల పట్టాల విషయమై నిషేధం విధించడం జరిగింది. ఇది పేదల వ్యతిరేకంగా తీసుకొన్న నిర్ణయంగా కనిపిస్తోంది. దీనికి వ్యతిరేకంగా మా భారతీయ జనతాపార్టీ తరఫున నిరసన వ్యక్తం చేస్తున్నాను.

శ్రీ పి.జనార్ధనరెడ్డి :- అధ్యక్షా, హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాలోని కొంత భాగం నా నియోజక వర్గం పరిధిలో వస్తుంది. ప్రజలకు, ఎన్నికల సందర్భంలో ఇందిరమ్మ రాజ్యం వస్తుందని, పేద ప్రజలకు పట్టాలు ఇస్తామని, సాగు చేసుకొనేందుకు భూములు డిస్ట్రిబ్యూట్ చేస్తామని చెప్పాము. అది మ్యానిఫెస్టోలో కూడా ఉంది. ఈ రోజు ఎమ్.ఆర్. ప్రాపర్టీస్ వారికి భూములు ఇస్తున్నారు. దుబాయిలో ఉండే వారు ప్రసాద్‌గార్కి ఇచ్చారు. వారు ఇంటర్నెట్ ద్వారా ఆ భూములను అమ్ముకొంటున్నారు. వంద గజాల ప్లాటు రెండు కోట్ల రూపాయలకు అమ్ముకొంటున్నారు. సాఫ్ట్‌వేర్ వారు రహేజా గ్రూపుగా అమ్ముకొంటున్నారు. సాఫ్ట్ వేర్ వారికి విప్రో వారికి ఇస్తున్నారు. మరి ఇక్కడ ఉన్న పేదలు ఎక్కడికి వెళ్లాలి. రంగారెడ్డి జిల్లాని ఎందుకు మినహాయిస్తున్నారు. సాఫ్ట్‌వేర్ వారికి అతి తక్కువ రేటుకి భూములు ఇస్తే, వారు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకొంటున్నారు. ఇది అన్యాయం. దీనికి మా తీవ్ర నిరసన, అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాము. హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాల్లో ఉన్న పేద ప్రజలకు పట్టాలు ఇవ్వాలి. ఖాళీ స్థలం ఎంతో ఉంది. ప్రభుత్వం చెపుతున్న సాకుకి తీవ్రంగా అభ్యంతరం తెలియజేస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు :- అధ్యక్షా, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 2004వ సంవత్సరం నుండి నేటి వరకు 2లక్షల14వేల 218 మంది లబ్దిదారులకు, పట్టాలు ఇవ్వడం జరిగింది. ఎక్స్‌టెంట్ తీసుకొంటే, 5,543.66 సెంట్స్ భూమిని, పట్టాలుగా ఇచ్చే కార్యక్రమాన్ని 18 నెలల్లో చేయడం జరిగింది. రాష్ట్రంలో 2001 జనాభా ఆధారంగా చేసుకొని నియోజకవర్గాల

పునర్వవస్థీకరణ జరుగుతోంది. గత 5 సంవత్సరాలుగా రాష్ట్రంలో కరువు పరిస్థితులు ఉన్నాయి. వలసలు ఎక్కువగా జరుగుతున్నాయి. రంగారెడ్డి జిల్లాలో ఆరు నియోజకవర్గాలు ఉండగా, పునర్వవస్థీకరణలో 14 నియోజకవర్గాలుగా పెరుగుతున్నాయి. ఇంత భారీ ఎత్తున గ్రామీణ ప్రాంతాల నుండి అర్బన్ ఏరియాలకి వచ్చేస్తుంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. వీరందరికి నివాసయోగ్యమైన కార్యక్రమాన్ని ప్రభుత్వం చేస్తున్నది. అందుకోసమే, 'రాజీవ్ గృహ కల్ప' కార్యక్రమం తీసుకొన్నాము. అందరికి ఇళ్లు ఇవ్వాలనే ఆలోచన చేశాము., రంగారెడ్డి జిల్లా, హైదరాబాదు, సికింద్రాబాదు నగరాన్ని ఆనుకొని ఉన్న 11 మండలాల్లో ఈ కార్యక్రమం తాత్కాలికంగా నిలిపివేయడం జరిగింది. కేవలం 11 మండలాలు మాత్రమే అర్బన్ ఏరియాల క్రింద వచ్చింది. దాన్నే రిస్ట్రిక్ట్ చేశాము. మిగతా చోట్ల పట్టాలు ఇచ్చే కార్యక్రమం కొనసాగుతోంది. 40లక్షల మందికి ఇళ్లు ఇచ్చే గృహ నిర్మాణ కార్యక్రమం జరుగుతుంటే, మీరు మా ప్రభుత్వాన్ని పేదల వ్యతిరేక ప్రభుత్వం అని ఎలా అనగలరు. ఇది కరెక్టు కాదు. ఈ ప్రాంతానికి లక్షలాది మంది వలస వచ్చి, ఇళ్లులేక ఉన్నారు. వారికి కార్యక్రమం ద్వారా ఏ విధంగా చేయాలి, ఎట్లా చేయాలి నిధులు ఎంత అవసరం అవుతాయి, వాటిని ఎట్లా సమకూర్చుకోవాలో చూడాల్సిన అవసరం మాకు ఉంది. సరైన సమయంలో నిర్ణయం తీసుకొని అందరికి ఇళ్లు ఇచ్చే కార్యక్రమం చేద్దాము.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి:- అధ్యక్షా, ఇది రంగారెడ్డి, హైదరాబాద్ చుట్టు ప్రక్కల మాత్రమే ఉన్న సమస్య. ఇది పెక్యూలియర్‌గా ఉండడమే కాకుండా చాలా సీరియస్ సమస్య. ఇంతకు ముందు మంత్రి గారు చెప్పిన మేరకే కాకుండా, 'రాజీవ్ గృహకల్ప' ద్వారా కనీసం ఒక లక్ష ఇళ్లు కట్టించి ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాము. లోన్స్ టై అప్ అవుతున్నాయి. 80వేల ఇళ్లకు సంబంధించిన కార్యక్రమం ఇది. దీని ద్వారా 80వేల కుటుంబాలకు ఉపయోగపడుతుంది. బెనిఫిషరీలను గుర్తించడం జరిగింది. మొత్తం మీద రాష్ట్రంలో చాలా చోట్ల ఇళ్ల స్థలాలు ఇచ్చినా, వారు ఇళ్లు నిర్మించుకొనే పరిస్థితి లేదు. ఇళ్ల స్థలాలు ఇచ్చినా, ఇళ్ల నిర్మిం చుకొనే శక్తి ఉండడం లేదు. ప్రభుత్వం వారికి స్థలం ఇచ్చినప్పుడు, ఇల్లు ఇచ్చే కార్యక్రమం చేయడం లేదు. దేనికదే పోతూ, ఒక కో-ఆర్డినేటెడ్ ఎఫర్ట్‌తో పోవడం లేదు. ఈ విధమైన పరిస్థితి ఉంది కాబట్టే, 'ఇందిరమ్మ గ్రామం' కార్యక్రమం కానీయండీ, ఇందిరమ్మ వార్డు కార్యక్రమం కానీయండి, ఎక్కడైతే ఇళ్ల స్థలాలు ఉన్నాయో ఆ ఇళ్ల స్థలాలు వాడుకోవడం తోబాటు, ఇళ్లు లేని ప్రతి ఒక్కరికి ఇళ్లు నిర్మించి ఇచ్చే విధంగా చేస్తున్నాము. వీకర్ సెక్షన్ హౌసింగ్, వాంబే , స్పెషలైజ్డ్ హౌసింగ్ ప్రొగ్రామ్ వంటి కార్యక్రమాలతో, ఏదో విధంగా వచ్చే మూడు సంవత్సరాల్లో అంటే 2006,2007, 2008లో ఇల్లు లేని ప్రతి ఒక్క నిరుపేదకు ఒక ఇల్లు ఇచ్చే కార్యక్రమమే ఈ 'ఇందిరమ్మ' కార్యక్రమం.

**ఉ. 10.00**

తప్పకుండా ఇస్తాము ఈ రాబోతున్న 3 సంవత్సరాలలో ప్రతి ఒక్కరికీ కూడా , ఒక్క హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాలలోనే కాకుండా రాష్ట్రం మొత్తంలో , ప్రతి గ్రామంలో, ప్రతి టౌనులో, ప్రతి ఒక్క కుటుంబానికీ ఇళ్లు లేని వారికి ఇళ్లు కట్టించి ఇవ్వాలన్నదే మా కృత సంకల్పం . మా కృత నిశ్చయం . ఒక్క రంగారెడ్డి ప్రాంతంలోనే నెంబర్ ఆఫ్ అన్ ఆక్యుపైడ్ హౌస్ సైట్స్ 15,793 . 15,793 ఇళ్ల స్థలాలు ఇచ్చినప్పటికీ, అవి అన్ ఆక్యుపైడ్‌గానే ఉన్నాయి. ఈ సమస్యలు చాలా గ్రామాలలో చాలా చోట్ల ఉన్నాయి చాలా చోట్ల ఇళ్ల స్థలాలు ఇచ్చారు. కానీ , వారు ఇళ్లు కట్టుకునే పరిస్థితులు లేకుండా ఉన్నారు. అక్కడ ఆ స్థలాలకు సెక్యూరిటీ ప్రొవైడ్ చేయాల్సి ఉంది. కొన్ని చోట్ల ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇచ్చినప్పటికీ వారు అక్కడ ఇళ్లు కట్టుకునే కార్యక్రమం వారంతట వారు చేసుకునే పరిస్థితి లేదు. మొత్తం మీద ఏదో ఒక విధంగా లెక్కలు చెబుతున్నారు. అంతకు ముందు గవర్నమెంటు 9 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు నాకున్న రఫ్ ఐడియా ప్రకారం దాదాపు 13 లక్షల ఇళ్లు కట్టించారు. అది తెలుగు దేశం పార్టీ 9 సంవత్సరాల అధికారంలో ఉన్నప్పుడు . అరౌండ్ 13 లక్షల ఇళ్లు కట్టించారని వారు లెక్కలు చెప్పారు. ( తెలుగు దేశం పార్టీ సభ్యులు సీట్లలో నిలుచున్నారు. అంతరాయం ) నేను కూర్చుంటాను. మీరు చెప్పండి.

(Interruptions from Telugu Desam Party benches)

MR. SPEAKER : While the Leader of the House is speaking, it is not proper to interrupt him like this.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, దీనికి సంబంధించిన అధికారులు వినడం లేదు. నాకు జ్ఞాపకం ఉన్నంతవరకూ , నాకు తెలిసి 13 లక్షల ఇళ్లు కట్టించారు. కానీ ఎక్కడా కూడా ఈ సమస్యకు అంతు అనేది దొరకడం లేదు. అందుచేత .....I am not even talking about that party. వారు ఎన్ని కట్టించారనే దాని లోకి నేను పోను. మేము అధికారంలోకి రాక ముందు మేము వేసిన లెక్కలు, లేక పోతే ప్రభుత్వ లెక్కల ప్రకారం, సెన్సెస్ లెక్కల ప్రకారం 40 లక్షల కుటుంబాలకు ఇళ్లులేని పరిస్థితి ఆంధ్ర ప్రదేశ్‌లో ఉంది. వీరందరికీ ఇళ్లు కట్టించాలని ఎన్నికల ప్రణాళికలో పెట్టుకున్నాము. మేము అధికారంలోకి వచ్చిన తర్వాత, మేము పోయిన సంవత్సరం మే నెల 14 వ తేదీన అధికారంలోకి వచ్చాము. మళ్లీ ఈ సంవత్సరం మే నెల 14 వ తేదీ వచ్చేసరికి 6 లక్షల 50 వేల ఇళ్లు కట్టించాము. రెండవ సంవత్సరంలో 8 లక్షల ఇళ్లు కట్టించే ప్రయత్నం చేస్తున్న తీరు నాకు కనిపిస్తున్నది. ఎమ్మెల్యేలు గానీ, పార్టీకి సంబంధించిన కొంత మంది కార్యకర్తలు మాకూ ఇళ్లు కావాలని అడిగే వారు ఈ రోజు ఎక్కువగా ఉన్నారు.

అధ్యక్షా, నేను ఈ విషయమై ఆలోచిస్తే, ఇంతకు ముందు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పటి ఇళ్లకు సంబంధించిన ఫీడ్ బ్యాక్ తెప్పించుకుని చూస్తే, ఇందులో దుర్వినియోగం మరింత ఎక్కువగా ఉంది. మేమైతే దుర్వినియోగం కాకుండా ఉండేందుకుగాను, అక్కడ ప్రత్యేకమైన రంగులు, ప్రత్యేకమైన ఇండివిజియల్ హౌస్‌లు, రకరకాల కార్యక్రమాలు తీసుకునే ప్రయత్నం చేస్తున్నాము. తీరా ఇచ్చేది రూ. 25 వేలు మాత్రమే. దానితో 2 ఇళ్లు, మిద్దెలు కట్టుకోవడానికి అవకాశం లేకుండా ఉంది. సెపరేట్ హౌస్ కట్టుకోవాలంటే ఈ రూ. 25 వేలు చాలడం లేదు. ఇందులో చాలా రకాలుగా ఇబ్బందులు ఉన్నాయి. కొన్ని చోట్ల ఎస్.సి లకు సంబంధించిన వారు ఇళ్లు కట్టుకునే పరిస్థితి లేదు కాబట్టి వారికి ఇచ్చే కోటాను తగ్గించి వారికే ఇవ్వవలసిందిగా ఎస్.సి. శాసన సభ్యులే అడుగుతున్నారు. ఇళ్లు కట్టుకునేందుకు రూ. 25 వేలు చాలడం లేదు. చాలా చోట్ల పల్లాలలో స్థలాలు ఇవ్వడం ద్వారా , మెరకలో ఉండవలసిన పరిస్థితులు అక్కడ ఉన్నాయి కాబట్టి ఆ పల్లపు స్థలాలలో ఇళ్లు కట్టుకునే అవకాశాలు లేవు. అందువల్ల ఫోకస్‌గా ఈ కార్యక్రమం తీసుకునే ప్రయత్నం చేస్తున్నాము. 2006-07-08 ఈ 3 సంవత్సరాలలో , ఫోకస్డ్‌గా ఒక్కొక్క మండలంలో వన్ బై త్రీ గ్రామాలలో 30 శాతం గ్రామాలను గుర్తించి , అలాగే మునిసిపాలిటీలలోని గ్రామాలను గుర్తించి ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం చేస్తున్నాము. ఇది మోస్ట్ ఇంపార్టెంట్ కార్యక్రమం . ఇళ్లు లేని వారికి తప్పనిసరిగా ఇళ్లను కట్టించాలని కార్యక్రమం చేస్తున్నాము. ఇందులో ప్రతి ఇంటికీ ఒక లెట్రిన్ ఉండాలి. ప్రతి ఇంటికీ కరెంటు ఇచ్చే కార్యక్రమం జరగాలి.

( ప్రధాన ప్రతి పక్షం నుంచి అంతరాయం )

MR. SPEAKER : It is not proper. The Chief Minister is reacting on a point and let him complete it.

అధ్యక్షా, హౌసింగ్ ప్రోగ్రాంలో చిన్న చిన్న ఇళ్లు కట్టిస్తున్నాము. రూ. 25 వేలతో ఇళ్లు కట్టడంలో ఎటువంటి తప్పూ జరగదని మేము అనుకుంటున్నాము. ఆ ప్రభుత్వం చేసిన ఈ హౌసింగ్ కార్యక్రమంలో రకరకాల మిస్ అప్రాప్రియేషన్స్ ఉన్నట్లు మన కళ్లకు కట్టినట్లు కనపడుతున్నాయి ఇదే హౌస్‌లో మేము అక్కడ , ఆ ప్రక్కన ఉన్నప్పుడు గోపాల కృష్ణా రెడ్డి జిల్లా మినిష్టరుగా వారి సొంత మండలంలో ఒక కోటి రూపాయల పైన మిస్ అప్రాప్రియేషన్ జరిగినట్లుగా వచ్చింది. హౌసింగ్ ప్రోగ్రాంలో ఉన్న జాయింట్ కలెక్టరు గారు ఆ విషయం చెప్పారు. ఆ విధంగా మంత్రి గారు ఒప్పుకున్నారు. ఆ విషయం వారు ఒప్పుకున్నారు.

( అంతరాయం )

MR. SPEAKER : The Leader of the House is on his legs. He is enlightening the House. Kindly resume your seats.

అలాగే మొన్న నాగం జనార్దన రెడ్డి గారి నియోజక వర్గంలో లెట్రిన్స్ పెట్టకుండానే బిల్స్ తీసుకున్నారని చెప్పి తీవ్రమైన ఆరోపణ ఉంది. ఒక్కొక్క దానికి రూ. 3,500 చొప్పున వందలు , వేలు లెట్రిన్స్ కు డబ్బు తీసుకున్నారని ఆరోపణ వారిపై ఉంది. ఈ మధ్య కాలంలో 2-3 మాసాల క్రితం వరంగల్‌లో దాదాపు 6 మాసాల క్రితం వీకర్ సెక్షన్స్ హౌసింగ్ లో ఇళ్లు కట్టకుండానే డబ్బులు డ్రా చేసుకున్నారన్న ఆరోపణ కూడా ఉంది.

( ప్రధాన ప్రతి పక్షమైన తెలుగు దేశం పార్టీ సభ్యులందరూ తమ సీట్లలో నిలబడి సభలో అంతరాయం కలిగించారు. )

MR. SPEAKER : I request you to kindly take your seats. The Chief Minister is reacting. After that you can register your protest. During the course of the discussion, you have raised certain issues. The Chief Minister is very well entitled to reply on that as per the rules.
ఉ.10.10

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : దాంట్లో మీరు మాట్లాడుతూ మేము నిరసన తెలుపుతామన్నారు. మీరు నిరసన తెలుపుతూ you have made certain remarks for which the Government is entitled to react. And the Government is reacting to it. మీరు నిరసన తెలుపుతూ కామెంట్సు చేసిన తరువాత

(INTERRUPTIONS)

The matter cannot be closed. As per the provisions, the Government has got right to react to it. It is a well-established practice. Please take your seats. వారు కంప్లీట్ చేస్తారండి.

(అంతరాయం)

సింగల్ సప్లమెంటరీ మాకు అవకాశం రావాలని అంటారు. అవకాశం ఇచ్చినప్పుడు మీరు నిరసన తెలిపారు. నిరసన తెలుపుతూ కొన్ని రిమార్క్స్ పాస్ చేశారు. అందుకే నేను చెబుతూ వుంటాను మీకు , మీరు నిరసన తెలిపినప్పటికి మీ అందరికి అవకాశం ఇచ్చాను నిరసన తెల్పడానికి మీరు అవకాశం తీసుకున్నారు. మీరు నిరసన తెల్పారు. మీరు నిరసన తెలుపుతూ సర్టెన్ రిమార్క్స్ పాస్ చేశారు. The matter is very clear. మీరు మాట్లాడారు, మీరు మాట్లాడుతూ మీరు కామెంట్సు పాస్ చేశారు. మీరు మాట్లాడిన తరువాత ప్రభుత్వం రిప్లయి చేసుకుంటానికి అవకాశం వుంటుంది. Please take your seats. Now, nothing more on this. అవునండి

(అంతరాయం)

After 9.30 I will allow only single supplementary. లేలే మాకు అవకాశం రావాలి, అవకాశం ఇచ్చిన తరువాత మీరు నిరసన తెలుపుతూ రిమార్క్స్ పాస్ చెస్తారు. The Government is entitled to react to it. ఎందుకంటే మీరు కూడా మాట్లాడారు, మీరు మాట్లాడకుండా వారు మాట్లాడితే -- everybody has to get an opportunity. మీరు ప్రొటస్టు తెలుపుతూ you have made certain comments. అవునండీ, మీరు చెప్పారు కాబట్టి వాళ్లు చెబుతున్నారు. The matter is very clear. The Government is entitled to react to it. ప్రతియొక్క వారికి హక్కు వుంటుంది. మీకు హక్కులు

ఉంటాయి వారికి హక్కులు ఉంటాయి. These are all well-established parliamentary norms, which have been going on for decades together. All of you have to follow them. I need not enlighten you more on it.

(INTERRUPTIONS)

శ్రీ వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, వరంగల్‌లో జరిగింది నేను చెబుతాను . I am not disputing at all. వరంగల్‌లో మొన్న ఈ మధ్య జరిగిన ఇన్సిడెంట్సు నేను చెబుతున్నాను. నేను అంతకుముందు జరిగిన రెండు ఇన్సిడెంట్సు కాళహస్తిలోను లేకపోతే నాగర్‌కర్నూలులోను జరిగింది చెబితే, నేను వరంగల్‌లో జరిగింది చెప్పకుండా దాచి పెట్టుకుంటానని అనుకోవద్దు . 6 మాసాల క్రితం వరంగల్‌లో అర్బన్ హౌసింగ్ శాంక్షన్ చేస్తే అందులో 300, 400 ఇళ్లకు సంబంధించి అసలు ఇళ్లు కట్టకుండానే డబ్బులు డ్రా చేసుకున్నారని చెప్పి ఒక ఎలిగేషన్ వచ్చింది. కొన్ని వందల ఇళ్లకు డబ్బులు డ్రా చేసుకున్నారు. ఇళ్లు కట్టకుండానే అని చెప్పి మా దృష్టికి వస్తూనే దాని మీద ఎంక్వైరీ వేశాము. ఇప్పటికే ఇద్దరు వర్క్ ఇన్‌స్పెక్టర్సు, ఒక డిఇఇ సస్పెండ్ అయినారు. వారి మీద తీవ్రమైన చర్య తీసుకొనే కార్యక్రమం జరుగుతోంది. కాని ఎంత సేపు ఉన్నా ఎట్లా వుంది అంటే, ఇంతకు ముందు ఏదో జరిగాయి, ఇప్పుడు జరగలేదని చెప్పి అనడం లేదు. ఇర్రెగ్యులారిటీస్ చాలా టోటల్‌గా జరుగుతూనే వున్నాయి. అయిపోయిన తరువాత మా దృష్టికి వస్తున్నాయి. ఒకరో, ఇద్దరో , ముగ్గురు ఆఫీసర్సును సస్పెండ్ చేస్తాము, ఇంకొకటి చేస్తాము. కాని సమస్య అయితే అంతులేని కథ, సమస్య మిగిలిపోతుంది. కాబట్టి ఇంతకుముందు ఎప్పుడు చూసిన కూడా అవసరమైన మేరకు బడ్జెటు గివెన్ కార్యక్రమం చేస్తున్నాము. మనం బడ్జెటు ఎంత వున్నది, ఆ బడ్జెటులో ఏ మేరకు కార్యక్రమం చేయగల్గుతామని చెప్పి చేస్తున్నాము. అట్లా కాకుండా కూడా డిమాండ్ డ్రివిన్ కార్యక్రమం ఆలోచన చేసి -- 1/3 of the wards in each town, in each mandal ఐడింటిఫై చేసి 1/3 వంతు ఏరియాలో టోటల్‌గా శాచ్యురేట్ చేసే ఒక కొత్త ఆలోచన పెడుతున్నాము. ఇది ఏదో ఆకాశం నుంచి వచ్చిన ఆలోచన అయితే కాదు, భయం వేసి పెడుతున్నాము. ఇంతకుముందు ఎంత చేసిన కూడా ఈ సమస్య తీరడం లేదు. ఏదో ఒక విధంగా సమస్య పూర్తిగా తీరాలి. కనీసం వచ్చే 3 సంవత్సరాలలో అయినా ఇళ్లకు సంబంధించి సమస్య పూర్తిగా తీరాలనేది లక్ష్యం. ఒకొక్క చోట , పట్టణాలలో అసలు ఇళ్ల స్థలాలు లేవు. అంటువంటి చోట ఎక్విజిషన్‌కు పోవాలి, ఎక్విజిషన్‌కు పోతున్నప్పుడు ఇళ్ల స్థలాలు ఎక్వైర్‌చేసి ఇళ్ల స్థలాలు ఇచ్చివేస్తే, మళ్లీ వాటిని ఎవరో కొనుక్కోవడం మళ్లీ ఇళ్ల స్థలం లేని వాడు ఇళ్ల స్థలం లేదని మాకు ఇళ్ల స్థలం కావాలని చెప్పి మళ్లీ జండా పట్టుకొని వచ్చేస్తాడు. ఇటువంటి సమస్య శాశ్వతంగా అయినా పరిష్కారం కావాలని ఉద్దేశ్యం , చాలా పద్ధతిగా చేస్తున్నాము. ముందేమో ఈ వార్డ్సు, విలేజస్ ఐడింటిఫై చేస్తున్నాము. ఒక్కొక్క మండలంలో ఐడింటిఫై చేసి ఎవరికి అయితే ఇళ్లు లేవో ఆఫీసర్సును పంపించి ఐడింటిఫై చేసే కార్యక్రమం చేస్తున్నాము. దాని తరువాత గ్రామ సభ పెడుతున్నాము. గ్రామ సభలో ఈ లిస్టులు పబ్లిష్‌చేస్తున్నాము. ఇది కూడా చెబుతున్నాను. ఏ పార్టీకి సంబంధించిన వారికైనా ఆ గ్రామంలో ఇళ్లు లేని ప్రతి ఒక్కరికి ఇవ్వాలని ఉంది. వాళ్లు ఏ పార్టీకి సంబంధించినా ఫర్వాలేదు. బీద వాడికి పార్టీఏమి వున్నది? పూర్తిగా ఇంటికి పైన కప్పు గతిలేని వాడికి ఆ పార్టీ ఈ పార్టీ అని చెప్పి మనం ఆపాదించడం కూడా తప్పే. తప్పనిసరిగా గ్రామం మొత్తాన్ని శాచ్యురేట్ చేద్దామనే ఉద్దేశ్యంతో వారికి సంబంధించిన వివరాలు గ్రామ సభలో పెట్టి, ఆ గ్రామసభలో లిస్టు పబ్లిష్ చేస్తే ఆ ఒక్క చోట అయినా ఇళ్లులేని వాళ్ల అందరికి కూడా ఇళ్లు ఇవ్వవచ్చనే చేస్తున్నాము. గ్రామాలలో అధికారులు లిస్ట్ చూపించారు. ఆ లిస్టు మేరకు వీళ్లకి ఇళ్లు లేవని చెప్పి లిస్టు తయారు అయినది. లిస్టు మీరు చూడండి అని చెప్పి ఆ ప్రజలకు లిస్టు చూపిస్తాము. ప్రజలందరి ముందర ఇళ్లు లేని వాళ్ల పేర్లు చదివినప్పుడు ఎక్కడైనా అబ్జక్షన్ వుంటే గ్రామ సభలో డిఫనెట్‌గా అవుతుంది. ఆ విధంగా అబ్జక్షన్ రికార్డు చేసి మళ్లీ రీఎంక్వైరీ చేసి జనవరి చివర్లో, ఎన్నిక కాబడ్డ ప్రజాప్రతినిధులందరిని కూడా మళ్లీ ఈ ఐడింటిఫై చేసింది వీళ్ల అందరు కూడాపోయి, తిరిగి వాళ్లు మళ్లీ ఐడింటిఫై చేసి, బెనిఫిషరిని మళ్లీ గ్రామ సభలో పెట్టి ఏమైనా మార్పులు చేర్పులు వుంటే చేసి కూడా, రీఎంక్వైరి తరువాత మళ్లీ ఫైనల్ లిస్టు ఒకటి తయారు చేసి జనవరి ఆఖరులోనో ఫిబ్రవరి బిగినింగ్‌లోనో వాళ్లకి చూపించి మార్చి ఒకటవ తారీఖు వరకు తప్పనిసరిగా వీళ్ల అందరికి కూడా ఇళ్లు కట్టించే కార్యక్రమం మొదలు పెట్టాలని కృతనిశ్చయంతో ఉన్నాము.

ఉ.10.20

దీనికి సంబంధించి చాలా సమస్యలు ఉన్నాయి. కొన్నిచోట్ల స్థలాలు ఉంటాయి. స్థలాలు లేనిచోట్ల we have to positively acquire the lands. స్థలాలు ఉన్నప్పటికీ ఇళ్లు కట్టకుండా ఉంటే we will take them back. అందరికీ ఇంటి స్థలంతోపాటు ఇళ్లు ఇచ్చే కార్యక్రమం చేస్తాము. ఈ కార్యక్రమాన్ని చాలా పెద్దయెత్తున చేయాలనుకుంటున్నాము. I seek the assistance of all the Opposition Parties here. మీరందరూ దీంట్లో పార్టిసిపేట్ చేయండి. పార్టీలకు అతీతంగా తప్పకుండా ప్రతి ఒక్కరికీ ఇళ్లు నిర్మించే కార్యక్రమం చేయాలనే కృతనిశ్చయంతో ప్రభుత్వం ఉన్నది. చేస్తున్న ప్రయత్నంలో ఏ కొంచెం కూడా తప్పదొర్లకూడదని, ఇబ్బంది జరగకూడదని, అవినీతి జరగకూడదనే ఉద్దేశ్యంతో ఉన్నాము. ఈ రాష్ట్రంలో ఇళ్ల స్థలాలు, ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన సమస్యలు చాలా ఎక్కువగా ఉన్నాయి కాబట్టి ప్రతి టౌన్‌లో, ప్రతి గ్రామంలో ఈ సమస్యకు శాశ్వతమైన పరిష్కారం మూడు సంవత్సరాలలో రావాలనే ఉద్దేశ్యంతో మేము చేస్తున్న ప్రయత్నానికి మిమ్మల్నందరినీ సహకరించమని ప్రత్యేకంగా కోరుతున్నాను.

## ఎస్.సి., ఎస్.టి.లకు గృహ నిర్మాణ పథకాన్ని విస్తరింప చేయుట

ప్రశ్న సంఖ్య.116 (3945)

సర్వశ్రీ డి. వెంకటేశ్వర్లు (తాళ్లరేవు) , పి. శ్రీనివాసులురెడ్డి (కోవూరు) - గౌరవనీయులైన హోం, గృహనిర్మాణ శాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) మత్స్యకారులు, చేనేతకారులతో సమానంగా గృహాలు నిర్మించటంకోసం యూనిట్ వ్యయం రూ.40,000 ప్రయోజనాన్ని ఎస్.సి., ఎస్.టి.లకు విస్తరింపచేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వంవద్ద ఉన్నదా?

ఆ) అయితే, ఎప్పటిలోగా ఆ ప్రతిపాదనను అమలుపరచటమవుతుంది?

**హోం, గృహనిర్మాణశాఖామంత్రి (శ్రీ కె. జానారెడ్డి):**

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ డి. వెంకటేశ్వర్లు: ఈనాడు బలహీనవర్గాల శాశ్వత గృహనిర్మాణంక్రింద మనం సునామీలో మత్స్యకారులకు, చేనేత కార్మికులకు రూ.40,000 యూనిట్ కాస్ట్‌గా ఇవ్వటం జరిగింది. షెడ్యూల్డ్ కాస్ట్ మరియు షెడ్యూల్డ్ ట్రైబ్స్‌వారికి దీనిని మరొక రూ.30,000కు పెంచితే బాగుంటుంది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రూ.22,500 నుండి యూనిట్ కాస్ట్‌ను రూ.25,000కు పెంచటం జరిగింది. అయినప్పటికీ ఈనాడు మెటీరియల్ రేట్లు బాగా పెరిగాయి. సిమెంట్, ఇనుము, రాయి, మెటల్, ఇటుక మొదలగు మెటీరియల్స్ రేట్లు బాగా పెరగటంతో షెడ్యూల్డ్ కాస్ట్ మరియు షెడ్యూల్డ్ ట్రైబ్స్‌కు చెందిన లబ్దిదారులు ఇళ్లు కట్టుకోలేని పరిస్థితుల్లో ఉన్నారు. ఈనాడు బేస్‌మెంట్ కట్టుకోవాలంటే రూ.10,000 నుండి రూ.12,000 వరకు అవుతోంది.

బేస్‌మెంట్‌నుదాటి లింటల్ స్థాయి, దానిని దాటి స్లాబ్ స్థాయి వరకు కట్టలేని పరిస్థితిలో ఉన్నారు. బేస్‌మెంట్, లింటల్ స్థాయివరకు వచ్చి పూర్తికాకుండా ఆగిపోయినఇళ్లు ఈనాడు చాలావరకు షెడ్యూల్డ్ కాస్ట్ మరియు షెడ్యూల్డ్ ట్రైబ్స్‌కు చెందినవారివే ఉన్నాయి. కాబట్టి వారికి ఇచ్చే యూనిట్ కాస్ట్ పెంచాలి. శాసనసభ్యుల క్వోటాక్రింద వెయ్యి ఇళ్లు ఇస్తారు. సంఖ్య తగ్గినప్పటికి యూనిట్ కాస్ట్ పెంచే ఏర్పాట్లుచేయాలి. ఆవిధంగా వీలుకాని పరిస్థితుల్లో స్లాబ్‌కు బదులుగా పెంకుటిళ్లు కట్టుకోవటానికి కూడా పర్మిషన్ ఇస్తే బాగుంటుంది. కొన్నికొన్ని సందర్భాలలో ఎస్.జె.ఆర్.వై. ద్వారా రైస్ ఇస్తున్నారు. 10 క్వింటాళ్ల రైస్, రూ.25,000 సరిపోక ఇళ్ల నిర్మాణం ఆగిపోవటం జరుగుతోంది. కనుక షెడ్యూల్డ్ కాస్ట్ మరియు షెడ్యూల్డ్ ట్రైబ్స్‌కు ఇచ్చే యూనిట్ కాస్ట్ పెంచాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నాను.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, గత సంవత్సరమే రూ.22,500 నుండి రూ.25,000కు పెంచటం జరిగింది. ఈ సంవత్సరం దానిని పెంచే ఆలోచన లేదు. సభ్యులు చెప్పినది పరిశీలనలోకి తీసుకుంటాము. అయినప్పటికీ పనులు జరుగుతున్న జిల్లాలలో షెడ్యూల్డ్ కాస్ట్ మరియు షెడ్యూల్డ్ ట్రైబ్స్‌కు అదనంగా 200 కిలోల బియ్యాన్ని ఇవ్వటానికై కలెక్టర్లకు ఉత్తర్వులు ఇచ్చాము. ఇప్పటికీ ఉన్నదానికి రెండు బస్తాల బియ్యం అదనంగా ఖర్చుయ్యేట్లు చేసుకోవచ్చు. పెంకుటిళ్లు గురించి చెప్పారు. ఎక్కడైనా పెంకుటిళ్లు అవసరమని కలెక్టర్లనుండి ప్రతిపాదనలు వస్తే ఇప్పటికే కొన్ని గ్రామాల్లో మంజూరుచేశాము, మరలా మంజూరుచేయటానికి ప్రయత్నంచేస్తాము.

## బి.సి. విద్యార్థులకు ఉపకార వేతనాలు

ప్రశ్న నెం.117(4296)

Sri G. Kishan Reddy, K. Atchannaidu, Ch. Babu Ramesh(Yellavaram) , Smt. P. Sujatha (Achanta), N. Amarnatha Reddy (Punganoor), K. Jogulu (Palakonda), P. Ranganayakulu, Smt Padala Aruna (Gajapathinagaram), Komireddi Ramulu (Metpally) - Will the Minister for Rural Development, Rural Water Supply, Employment Generation & Backward Classes Welfare be pleased to state:

a) Whether it is a fact that scholarships for B.C. students are not being granted properly and delay is taking place; the number of students applied for scholarships and the students got sanctioned the same during this academic year;

b) Whether the Government is contemplating to increase scholarships, mess charges, pocket money to the students and also the budget for B.C. scholarships in the context of 5% reservations for Muslims, if so, the extent of increase proposed;

c) Whether there is any proposal to revive the policy of E.P.P., scholarships to the poor students belonging to other castes; and

d) Whether there is any proposal to reimburse the fee to the students who are taking self-financing courses in Universities and Government Colleges?

**MINISTER FOR RURAL DEVELOPMENT (SRI D. SRINIVAS):**

a) No, sir. 1,92,646 renewal applications are received and all are sanctioned, 3,78,836 applications for fresh sanctions are received and they are being processed for sanction.
b) The mess charges for B.C. Hostel Boarders are proposed to be increased by 25% from the next academic year. Proposal for additional budgetary allocation in the context of Muslims reservations has been received by the Government and they will be considered as and when the appeal pending in Supreme Court is disposed off.
c) The Scheme is in operation in Education Department.
d) The proposal is under examination.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా,…………….. (అంతరాయం)

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, ఇది జాయింట్ క్వశ్చన్.

MR. SPEAKER: Only names have been added. (Addressing Sri T. Devender Goud) Your quota of two questions has already been listed. The names of the Members, whose notices were first received by the office, have been mentioned initially.

(INTERRUPTIONS)

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: మాకు కూడా మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి.

MR. SPEAKER: It cannot be given like that.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, బి.సి. విద్యార్థులకు సంబంధించిన స్కాలర్‌షిప్స్ విషయంలో గత 6 నెలలుగా చర్చ జరుగుతున్నప్పటికీ, అనేక రకాల ఆందోళనలు జరుగుతున్నప్పటికీ ఈ సంవత్సరం స్కాలర్‌షిప్స్ మంజూరు విషయంలో ప్రభుత్వం ఎందుకు వెనుకంజ వేస్తోందని ప్రశ్నిస్తున్నాను. గత సంవత్సరం కూడా రాష్ట్రప్రభుత్వం కాలేజ్ స్థాయిలో కోర్సెస్ చదివే బి.సి. విద్యార్థులకు స్కాలర్‌షిప్స్, ఫీజెస్ మంజూరుచేసే విషయంలో చాలా అన్యాయం చేసింది. గత 10 సంవత్సరాలుగా స్కాలర్‌షిప్స్ విషయంలో 70% నుండి 100% మంది అర్హులైనవారు దరఖాస్తు చేసుకున్నప్పుడు వారికి ఆ స్కాలర్‌షిప్స్ మంజూరు అయ్యేవి. 2004-05 మరియు 2005-06 విద్యా సంవత్సరాల్లో కేవలం 35% మంది విద్యార్థులకు మాత్రమే స్కాలర్‌షిప్స్ మంజూరుచేశారు. స్కాలర్‌షిప్స్ వస్తాయనే ఆశతో కాలేజ్‌లలో చేరిన విద్యార్థులకు సకాలంలో స్కాలర్‌షిప్స్‌రాని కారణంగా విద్యార్థులు కాలేజ్‌లలకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. రూ.33,500 ఆదాయ పరిమితి లోపు ఉండి దరఖాస్తు చేసుకున్న ప్రతి బి.సి. విద్యార్థికి ఎందుకు స్కాలర్‌షిప్స్ మంజూరుచేయటంలేదు? ఈ సంవత్సరం అనేకమంది కలెక్టర్స్ రాష్ట్రప్రభుత్వానికి, సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీకి డి.ఓ. లెటర్స్ వ్రాశారు. ఈరోజు రాష్ట్రంలో బి.సి. స్కాలర్‌షిప్స్ కోసం రూ.49 కోట్లు, ఫీజెస్ రీఇంబర్స్‌మెంట్ కోసం రూ.51 కోట్లు అదనంగా కేటాయించాలని బి.సి. సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి, ఫైనాన్స్ సెక్రటరీకి మూడు నెలల క్రితం జిల్లా కలెక్టర్స్ లెటర్స్ పంపిన విషయం మీకు మనవిచేస్తున్నాను. ఇప్పటికీ రాష్ట్రంలో 40 సార్లు విద్యార్థులు ఆందోళనలు చేశారు. మహబూబ్‌నగర్, హైదరాబాద్, శ్రీకాకుళం, విజయనగరంలలో ఆందోళనలుచే శారు. రక్తం చిందించి వారు ఆందోళనలు చేస్తున్నప్పటికీ ఈనాడు ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోంది. అనేక అక్రమ కేసులు బనాయించి మహబూబ్‌నగర్, హైదరాబాద్ జిల్లాల్లో విద్యార్థులను జైళ్లకు పంపించారు. మరో మూడు నెలలు మాత్రమే ఉన్నది. ప్రభుత్వం ఏమిచేయనుంది? ప్రాసెస్ చేస్తున్నాము, పరిశీలిస్తున్నామని చెబుతున్నారు. విద్యా సంవత్సరం మూడు నెలలు మాత్రమే మిగిలి ఉన్నప్పటికీ ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయని చెబుతున్నారు. గత సంవత్సరం వారు ఇదేవిధంగా నష్టపోవటం జరిగింది. సకాలంలో విద్యార్థులు ఫీజులు చెల్లించని కారణంగా వారి పేర్లు డిఫాల్టర్స్‌క్రింద నోటీస్‌బోర్డ్‌లలోపెట్టి మేనేజ్‌మెంట్ ఎగ్జామ్స్ వ్రాయటానికి అనుమతించటం లేదు. అయినప్పటికీ ఈ ప్రభుత్వం ఇంకా ప్రాసెస్‌లో ఉన్నది, ఆలోచన చేస్తున్నామని చెప్పటం ఎంతవరకు న్యాయం? వెంటనే ప్రభుత్వం ఆలోచనచేసి దరఖాస్తు చేసుకున్నవారందరికీ నెల రోజుల లోపు స్కాలర్‌షిప్స్ అందేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.
ఉ.10.30

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, నా జవాబులోనే ఒక లక్షా 92 వేల పై చిలుకు రెన్యువల్స్‌కు మేము మంజూరు ఇవ్వడం జరిగిందనే మాట చెప్పడం జరిగింది. స్కాలర్‌షిప్స్ మంజూరు విషయంలో రెండు అంశాలుంటాయి. ఒకటేమో రెన్యువల్స్. రెనువ్వవల్స్ విషయానికి వస్తే తప్పకుండా ఇవ్వవలసిందే. దానిని ఎవరూ ఆపలేరు. ఆ తరువాత అలొకేటెడ్ బడ్జెట్‌లో రిమైనింగ్ ఎంతైతే వుంటుందో దానిని ఒక విధానం ప్రకారం ప్రతి కాలేజీలో అర్హులైన స్టూడెంట్స్‌కు స్కాలర్‌షిప్ వచ్చే విధంగా డిస్ట్రిబ్యూట్ చేయడం జరుగుతుంది. హండ్రెడ్ పర్సెంట్ స్కాలర్‌షిప్స్ గత పది సంవత్సరాల నుంచి ఇచ్చేవారు. మరి ఈ టూ ఇయర్స్ నుంచే ఏమవుతున్నది అనే మాట మాట్లాడుతున్నారు కిషన్ రెడ్డి గారు. చాలా అన్యాయమైన మాట అది.

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

అధ్యక్షా, ఈ సందర్భంగా నేను చెప్పేదేమిటంటే 2003-04లో వారుఅధికారంలో వున్న నాడు 47 పర్సెంట్ ఇస్తే లాస్టియర్ మేము 54.72 శాతం ఇచ్చాము. ఈ సంవత్సరం హండ్రెడ్ పర్సెంట్ రెన్యువల్స్ ఇచ్చిన తరువాత తక్కిన అప్లికేషన్స్ ఏవైతే వున్నాయో అవి వెరిఫికేషన్ జరుగుతున్నాయి. తొందరలోనే అలొకేషన్ జరుగుతోంది. వీళ్లు ఎప్పుడైనా జనవరి కంటే ముందు స్కాలర్‌షిప్స్ ఇచ్చారాఅధ్యక్షా? పూరికే మాట్లాడడమనేది పొరపాటు అధ్యక్షా. గత పది సంవత్సరాల్లో ఫ్రెష్ అప్లికేషన్స్‌కి హండ్రెడ్ పర్సెంట్ బి సి స్కాలర్‌షిప్స్ ఇచ్చినట్లయితే రుజువు చేయమనండి అధ్యక్షా. కిషన్ రెడ్డి గారు ఏ పనిష్‌మెంట్ ఇచ్చినా నేను సిద్ధంగా వున్నాను.

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

శ్రీ జి. కిషన్ రెడ్డిః అధ్యక్షా, 2003-04లో ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో 87 శాతం మందికి వచ్చాయా రాలేదా చెప్పాలని మంత్రి గారిని నేను కోరుతున్నాను. అదేవిధంగా 2004 సంవత్సరంలో ఈ ప్రభుత్వం కొత్తగా అధికారంలోకి వచ్చిన తరువాత అంటే 2004-05 సంవత్సరంలో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులలో 54 శాతం మందికి మాత్రమే ఉపకార వేతనాలు ఇచ్చిన మాట వాస్తవమా కాదా అని నేను అడుగుతున్నాను. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా ఇంకా ఈ రాష్ట్రంలో మూడు లక్షల పైగా అంటే మూడు లక్షల78 వేల 836 దరఖాస్తులు పెండింగ్‌లో వున్నాయి. అదేవిధంగా బి సి స్టడీ సర్కిల్‌లో 30 కోర్సులను తగ్గించిన విషయం వాస్తవమా కాదా? అదేవిధంగా వున్నత చదువులు చదివే పేద విద్యార్థులకు ఫీజుల రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి గత ప్రభుత్వం 2003-04లో రు. 18 కోట్లు కేటాయిస్తే మీ ప్రభుత్వం వచ్చిన తరువాత రు. ఆరు కోట్ల 20 లక్షలు కేటాయించిన విషయం వాస్తవమా కాదా? దాదాపు లక్ష మందికి ఈ ఫీజుల రీయింబర్స్‌మెంట్ విషయంలో స్కాలర్‌షిప్స్ ఇవ్వని కారణంగా ఆ విద్యార్థులు చదువులు మానివేసే పరిస్థితి వస్తుందా లేదా? మరి ఆ విద్యార్థులు ఆయా కళాశాలలో ఫీజులు కట్టని కారణంగా ఆ కళాశాలల యాజమాన్యాలు డిఫాల్టర్స్ క్రింద పెట్టి ఎగ్జామ్స్ రాయకుండా ఆయా యూనివర్సిటీలకు పంపిన విషయం కూడా వాస్తవమా కాదా చెప్పాలని మంత్రి గారిని నేను అడుగుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్ః అధ్యక్షా, ఉపన్యాసం ఇవ్వదలచుకుంటే కిషన్ రెడ్డి గారు........ వారు ఎన్నడూ అధికారంలోకి వచ్చేది లేదు. వారు బ్రహ్మాండమైన ఉపన్యాసాలు ఇవ్వవచ్చును. దానికి నాకేమీ అభ్యంతరం లేదు. ఏదైనా ఉపన్యాసాలివ్వాలంటే వెళ్లి ఇవ్వవచ్చు. The question is related to Scholarships.

ఈ స్కాలర్‌షిప్పుల చెల్లింపు విషయానికి వస్తే 2001-02లో 74.29 శాతం ఇచ్చారు. అప్పుడు అలొకేషన్ చేసిన అమౌంట్ రు. 67 కోట్ల 61 లక్షలు. రెన్యువల్స్...... అఫ్‌కోర్స్..... ఎవరైనా హండ్రెడ్ పర్సెంట్ ఇవ్వవలసిందే. 2002-03లో రు. 78.37 కోట్లు అలొకేట్ చేయడం జరిగింది. 69 శాతం స్కాలర్‌షిప్స్ ఇచ్చారు.2003-04 సంవత్సరానికి వచ్చేసరికి రు. 77 కోట్లు అలొకేషన్ చేశారు. 48.13 శాతం ఇవ్వడం జరిగింది. అప్పటి వరకు తెలుగుదేశం అధికారంలో వుంది. 2004-05 సంవత్సరానికి వచ్చేసరికి రు. 77 కోట్ల కంటే ఎక్కువగా మేము రు. 84 కోట్లు అలొకేట్ చేయడం జరిగింది. అంటే వారికంటే ఏడు కోట్ల రూపాయలు అదనంగా అలొకేట్ చేయడం జరిగింది. ఆ సంవత్సరంలో 54.72 శాతం ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరానికి వచ్చేసరికి హండ్రెడ్ పర్సెంట్ రెన్యువల్స్ ఇవ్వడం జరిగింది. రు. 84 కోట్లు ఈ సంవత్సరం కూడా అలొకేషన్ చేయడం జరిగింది. స్కాలర్‌షిప్స్‌కి సంబంధించిన పర్సెంటేజ్ ఆఫ్ ది ఫ్రెష్ అప్లి కేషన్స్ అనేది ఇంకా ప్రాసెస్‌లో వుంది. ఎంత పర్సెంటేజ్ అన్నది కంప్లీట్ అయిన తరువాత తేలిపోతుంది.

మిస్టర్ స్పీకర్ః నౌ క్వశ్చన్ నంబర్ 4271 మినిస్టర్ ఫార్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్............

శ్రీ జి. కిషన్ రెడ్డిః అధ్యక్షా, నేను ప్రొటెస్ట్ తెలుపుతాను.......

మిస్టర్ స్పీకర్ః ప్రతి దానికి ఇలా చేస్తే ఎలా అండీ?....... ప్రొటెస్ట్ అంటారు. చివరికి మళ్లీ దానిపై మాట్లాడతారు...... అది మంచి పద్ధతి కాదు కదా?...........

శ్రీ జి. కిషన్ రెడ్డిః అధ్యక్షా, ఈ ప్రభుత్వం కాకి లెక్కలు చెప్పి బి సి విద్యార్థులకు అన్యాయం చేస్తూ వున్నది. ఆ విద్యార్థులు అనేక రోజులుగా ఆందోళన చేసినప్పటికీ......... ఆ బి సి విద్యార్థులు ఇప్పటికి 40 సార్లు రోడ్డున పడి మాకు స్కాలర్‌షిప్పులు కావాలని చెప్పి ప్రభుత్వాన్ని అర్థిస్తున్నప్పటికి కూడా ఈ ప్రభుత్వం చెవిలో సీసం పోసుకున్నట్లుగా బి సి విద్యార్థుల పట్ల చేస్తున్న నిర్లక్ష్యానికి, అన్యాయానికి మా భారతీయ జనతా పార్టీ తీవ్రమైన నిరసన వ్యక్తం చేస్తూ వాకౌట్ చేస్తున్నాను.

(అంటూ గౌరవ సభ్యులు సభ నుంచి వెళ్లిపోయారు.)

( ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లిపోయారు.)

మిస్టర్ స్పీకర్ః ఈ విధంగా చేయడం మంచి పద్ధతి కాదు. It is very unfortunate. I am sorry...... This is not being done.............

MR.SPEAKER: The remaining Questions are deemed to have been answered.(అనుబంధము–1) Now, tea break for Ten minutes.

**(The House then adjourned for tea at 10.36 A.M.)**

(టీ విరామం అనంతరం సభ ఉదయం గం॥10.55 నిముషాలకు తిరిగి ప్రారంభమైనది.)
( గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

★ ★★

## సభా కార్యక్రమము

(తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ కె. అచ్చన్నాయుడు, శ్రీ డి. నరేంద్రకుమార్, శ్రీ పి. నారాయణస్వామి నాయుడు, శ్రీ ఇ. దయాకర్ రావు, కె. మోహన్ రావు, శ్రీమతి పడాల అరుణ, శ్రీ డి. ఉమామహేశ్వరరావు తదితరులు ...... 'బి.సి. ల పట్ల కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యానికి ఇదే నిదర్శనం ' అని వ్రాసియున్న బ్యానర్లు పట్టుకుని పోడియం దగ్గర కూర్చుని ఉన్నారు. )

(పోడియం దగ్గర వున్న తెలుగుదేశం పార్టీ సభ్యులు ' బి.సి. విద్యార్థులకు ఉపకార వేతనాలు చెల్లించాలి, బి.సి. ల వ్యతిరేక ప్రభుత్వం నశించాలి ' అని పెద్దగా నినాదాలు చేశారు.)

మిస్టర్ స్పీకర్ ః దయచేసి మీరంతా వెళ్లి ముందు సీట్లలో కూర్చోండి. ప్లీజ్ టేక్ యువర్ సీట్...

(ఇదే సందర్భంలో టిఆర్ఎస్ పార్టీ సభ్యులు ... ' పన్నులు ఎగవేస్తున్న వెంకయ్యనాయుడు బంధువులపై చర్యలు తీసుకోవాలి, Naidu in Scam " అనే వ్రాసియున్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ వెల్‌లోకి వచ్చారు. )

మిస్టర్ స్పీకర్ ః ఈ అంశంపై ప్రభుత్వం ఈరోజు ఒక స్టేటుమెంటు ఇస్తుంది. I request the Members to take your seats. I have already told you that the Government is going to give a Statement on this issue today itself. Please, take your seats. I am appealing to all the Members, please , co-operate with the Chair. This is not proper. మీకు మాట్లాడడానికి అవకాశం వస్తుంది. అప్పుడు ఈ అంశంపై చర్చించండి. Today is the last day. Now, they make a statement. You please take your seats. I request you to take your seats. I have already made it very clear. They have to make a statement. Please take your seats. I am appealing to take your seats. Already the Government will make a statement. Please take your seats. This is not proper. You have already option. I have already directed the Government to make a statement. They are making a statement. I request the Members to take their seats. This is not proper. The House cannot run like this. The House is adjourned for another ten minutes.

**(The House then adjourned at 10.58 A.M)**

(The House re-assembled at 11.33 a.m. with the Hon'ble Speaker in the Chair)

(MEMBERS BELONGING TO TDP AND TRS PARTIES STARTED RAISING SLOGANS)

( టిడిపి సభ్యులు స్పీకర్‌కు ఎడమ వైపు పోడియం వద్దకు *బిసి విద్యార్థులకు ఉపకార వేతనాలు చెల్లించాలి, బిసి విద్యార్థులకు న్యాయం చేయాలి, బిసిల పట్ల ప్రభుత్వ నిరంకుశ వైఖరి నశించాలి* అనే బ్యానర్స్ పట్టుకొనివచ్చి సభకు అంతరాయం కలిగించసాగారు. )

( టిఆర్ఎస్ సభ్యులు స్పీకర్‌కు కుడి వైపు పోడియం వద్దకు వచ్చి సభకు అంతరాయం కలిగించసాగారు.)

(టిడిపి సభ్యులు ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం దోపిడి రాజ్యం దొంగల రాజ్యం అనే నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు. )

MR. SPEAKER : You go to your seats. మీరు వెళ్లండి. Will you please go to your seats? I am appealing to the Members to my right and left to please go back to their seats. You go back to your seats. All Short Notice Questions are deemed to have been answered.

శ్రీ కె.. రోశయ్య: అధ్యక్షా, తమరు విజ్ఞాపన చేసినట్టుగా నేను కూడా విజ్ఞాపన చేస్తున్నాను. గౌరవ సభ్యులు చేస్తున్న ప్రతి ప్రస్తావన గురించి ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచించి సాధ్యమైనంత వరకు పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నాను. వారు సభకు అంతరాయం కలుగచేస్తున్నారు. ఫిస్కల్ రెస్పాన్సిబిలిటి అండ్ బడ్జెట్ మేనేజ్‌మెంట్ అమెండ్‌మెంట్ బిల్ టేకెన్ ఇన్‌టు కన్సిడరేషన్. మన దగ్గర ప్రభుత్వోద్యోగులు, పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్స్‌లో చేసే ఉద్యోగుల సంఖ్య వేతనాలు మరియు ఫించనుల వ్యయ వివరాలను తెలియచేసే నివేదిక. ప్రతి సంవత్సరం శాసనసభకు వచ్చే ఖర్చు సంఖ్య అనే వివరాలు కలిపి 2010 మార్చి నాటికి రెవిన్యూ డెఫిసిట్‌కు కాని ప్రస్తుత అమెండ్‌మెంట్ ప్రకారం కేంద్ర ప్రభుత్వ సూచనను దృష్టిలో పెట్టుకొని 2009 మార్చి చివరి నాటికి రెవిన్యూ లోటును తగ్గించుట ఈ రెండు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మెరుగుపరచడానికి పనులు సమర్థవంతంగా చేయడానికి కొన్ని సవరణలు, ఈ సభ ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

## ప్రకటన

I am to announce to the House that as per the proviso to Rule 41 and also sub rule (7) of Rule 51 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, answers to 85 Starred Questions, 11 Un-starred Questions and 21 Short Notice Questions not included in the lists till 20-12-2005 are placed on the Table of the House. They shall form part of the proceedings of the House.

I am also to announce to the House that in respect of the Starred, Un-starred and Short Notice Questions and Notice under Rule 74 and 304 which were admitted and communicated to the Departments for which answers have not been received the Ministers concerned are directed to furnish replies directly to the Members.

MR.SPEAKER: All the papers are deemed to have been laid on the Table of the House and Committee Reports are deemed to have been presented.

## సభా సమక్షములో ఉంచిన పత్రములు

1. A copy of the 26th Annual Report of the Andhra Pradesh State Civil Supplies Corporation Limited for the year 2000-2001, in compliance with Section 619-A of the Companies Act, 1956,

2. A copy in each of the Annual Accounts and Audit Report of Acharya N.G. Ranga Agricultural University for the years 1990-91 and 1991-92, as required under Section 37(2) of the Andhra Pradesh Agricultural University Act, 1963 along with reasons for delay,

3. A copy of the Statement on Quarterly Review of the trends in receipts and expenditure in relation to the budget at the end of the second quarter of the financial year 2005-06, as required under Section 11(1) of the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management Act, 2005, and

4. A copy of the 42nd Annual Report of Andhra Pradesh Mineral Development Corporation Limited for the year ended 31st March, 2003, in compliance with Section 619(3) of the Companies Act, 1956.

## సమితుల నివేదికల సమర్పణ

### ప్రభుత్వ రంగసంస్థల సమితి నివేదిక

SRI N.UTTAM KUMAR REDDY, CHAIRMAN, COMMITTEE ON PUBLIC UNDERTAKINGS: Sir, I beg to present:

"The Tenth Report of the Committee on Public Undertakings (2004-05) on the Audit paras appeared in the report of the Comptroller and Auditor General of India for the year ended 31st March, 2005 (Commercial) on Singareni Collieries Company Limited."

MR.SPEAKER: Report presented.

### మహిళా శిశు సంక్షేమ సమితి నివేదిక

SMT. V.SUNITHA LAXMA REDDY, CHAIRPERSON, COMMITTEE ON WELFARE OF WOMEN AND CHILDREN: Sir, I beg to present:

"The First Report of the Committee on Welfare of Women and Children (2004-2005)."

MR.SPEAKER: Report presented.

I once again appeal to all the Members to kindly take their seats.

## ప్రభుత్వ బిల్లులు

**1. 2005,ఆంధ్రప్రదేశ్ ఆర్థిక బాధ్యత, బడ్జెట్ నిర్వహణ (సవరణ)బిల్లు**
**(2005/ఎల్.ఎ.బిల్లు నెం.52)(ఆమోదించబడినది)**

SRI K. ROSAIAH (MINISTER FOR FINANCE AND LEGISLATIVE AFFAIRS) : Speaker Sir, I beg to move :

"That the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2005 be taken into Consideration."

MR. SPEAKER : Motion moved. The question is :

"That the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2005 be taken into Consideration."

(PAUSE)

The Motion was carried and the Bill was Considered. : I shall now put the clauses to vote.

There are no amendments to Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title and they are before the House.

The question is:

"That Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was carried and Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI K. ROSAIAH (MINISTER FOR FINANCE AND LEGISLATIVE AFFAIRS) : Speaker Sir, I beg to move:

"That the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2005 be Passed."

MR. SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2005 be Passed."

(PAUSE)

The motion was carried and the Bill was Passed.

## 2. 2005,ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక ఆర్థిక జోన్ల బిల్లు (2005/ఎల్.ఎ.బిల్లు నెం.51)(ఆమోదించబడినది)

DR. (MRS.) J. GEETA REDDY, MINISTER FOR TOURISM, SUGAR, MAJOR INDUSTRIES, COMMERCE & EXPORT PROMOTION : With your permission, Speaker Sir, I beg to move:

"That the Andhra Pradesh Special Economic Zones Bill, 2005 be taken into Consideration. "

MR. SPEAKER : Motion moved. The question is:

"That the Andhra Pradesh Special Economic Zones Bill, 2005 be taken into Consideration. "

(PAUSE)

The Motion was carried and the Bill was Considered. I shall now put the clauses to vote.

"There are no amendments to Clauses 2 to 38, Schedules I to IV, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. "

Now, the question is:

"That Clauses 2 to 38, Schedules I to IV, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was carried and Clauses 2 to 38, Schedules 1 to IV, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

DR. (MRS.) J. GEETA REDDY, MINISTER FOR TOURISM, SUGAR, MAJOR INDUSTRIES, COMMERCE & EXPORT PROMOTION :With your permission, Speaker Sir, I beg to move:

"That the Andhra Pradesh Special Economic Zones Bill, 2005 be Passed."

MR. SPEAKER : Motion moved. The question is :

"That the Andhra Pradesh Special Economic Zones Bill, 2005 be Passed."

(PAUSE)

The Motion was carried and the Bill was Passed.

## పన్నెండవ శాసనసభ ఐదవ సమావేశపు గణాంక వివరములు

| | | |
|---|---|---|
| 1. | No. of days for which the Assembly sat | 13 |
| 2. | No. of hours for which the Assembly worked | 65 Hrs.16 Mts. |
| 3. | No. of Starred Questions answered orally | 107 |
| 4. | No. of answers to Un-starred Questions included in the lists and circulated to Members (Printed List) | 35 |
| 5. | No. of Short Notice Questions answered | 12 |
| 6. | No. of supplementaries answered | 200 |
| 7. | No. of Notices under Rule 304 admitted and Statements made by the Minister | 1 |

| | | |
|---|---|---|
| 8. | No. of Notices under Rule 74 admitted and Statements made by the Minister | 1 |
| 9. | No. of answers to Un-Starred Questions placed on the Table of the House on 20-12-2005. | 8 |
| 10. | No. of answers to Starred Questions placed on the Table of the House on 20-12-2005. | 85 |
| 11. | No. of answers to SNQs. placed on the Table of the House on 20-12-2005. | 22 |
| 12. | No. of Speeches made by the Members. | 150 |
| 13. | No. of Statements made by the Ministers | 7 |
| 14. | No. of Bills Introduced | 9 |
| 15. | No. of Bills Withdrawn | 1 |
| 16. | No. of Bills Passed | 18 |
| 17. | No. of Short Discussions discussed | 3 |
| 18. | No. of Reports presented by the Committee | 4 |
| 19. | No. of Adjournment Motions Received and Disallowed | 76 |

PARTY POSITION IN THE ASSEMBLY AS ON 20-12-2005

| | | |
|---|---|---|
| 1. | Indian National Congress | 185 |
| 2. | Telugu Desam Party | 46 |
| 3. | Telangana Rashtra Samithi | 26 |
| 4. | Communist Party of India (Marxists) | 9 |
| 5. | Communist Party of India | 6 |
| 6. | All India Majlis Ittehad-Ul-Muslimeen | 5 |
| 7. | Bharatiya Janata Party | 2 |
| 8. | Janata Party | 2 |
| 9. | Bahujan Samaj Party | 1 |
| 10. | Samajwadi Party | 1 |
| 11. | Independents | 11 |
| 12. | Nominated | 1 |
| | Total | 295 |

MR. SPEAKER : Now, with the consent of the House, I adjourn the House *sine die.*

(Then the House adjourned *sine die* at 11.40 a.m.)